


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 23-06-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 242 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# కుటుంబానికి మహిళలే రథసారధులు

## మహిళల ఖాతాల్లో రూ.4,339.39 కోట్లు జమ : సీఎం జగన్






అమరావతి: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన 45-60 ఏళ్ల వయసు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో ఏడాది వైఎస్సార్ చేయూత పథకం ద్వారా రూ.18,750 చొప్పున ఆర్థిక సహాయం అందించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. మంగళవారం క్యాంపు కార్యాలయంలో వరుసగా రెండో ఏడాది 23,14,342 మంది మహిళలకు రూ.4,339.39 కోట్ల ఆర్థిక సాయాన్ని నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మట్లాడుతూ.. వైఎస్ఆర్ చేయూత ద్వారా 23.14 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని, మహిళల ఖాతాల్లో రూ.4,339.39 కోట్లు జమ చేశామన్నారు. 45-60 ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.18,750 సాయం అందిస్తున్నామని తెలిపారు.

**కుటుంబానికి మహిళలే రథసారధులు**

నాలుగేళ్లలో రూ.75వేల చొప్పున సాయం చేసే గొప్ప కార్యక్రమం అని, ప్రతి కుటుంబానికి మహిళలే రథసారధులు సీఎం జగన్ అన్నారు. వైఎస్ఆర్ చేయూత ద్వారా రెండేళ్లలో తరువాయి 2లో..

# మహిళా సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం

## ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి




విశాఖపట్నం : అక్క చెల్లెమ్మల ఆర్థిక స్వావలంబన, సాధికారక లక్ష్యాలుగా వారి కాళ్లపై వారు నిలబడేందుకు, వారి జీవితాల్లో వెలుగు నింపడానికి చేయూత కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ముఖ్య మంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు. వై.ఎస్.ఆర్ చేయూత పథకం లో అర్హులైన మహిళల ఖాతాలలోనికి రెండవ సంవత్సరం ఒక్కొక్కరికి రూ.18,750 చొప్పున నగదు జమ చేసే కార్యక్రమం ముఖ్య మంత్రి మంగళ వారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు వారిలో ఆత్మవిశ్వాసం నింపేందుకు అమ్మఒడి, ఆసరా, సున్నావడ్డీ, పేదలందరికీ ఇళ్లు పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. 45-60 సంవత్సరాల మధ్య ఉన్న ఎస్.సి, ఎస్.టి, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ ల ద్వారా మంజూరు చేసిన రెండవ విడత నగదు లబ్ధిదారుల ఖాతాలలోకి జమ చేశారు. జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక వరసగా రెండో ఏడాది వైయస్సార్ చేయూత కార్యక్రమం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీకి చెందిన దాదాపు 23,14,342 లక్షల మంది అక్కచెల్లెమ్మలకు 4,339.39 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు.

ఈ సందర్భంగా విశాఖపట్నం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వై.ఎస్.ఆర్ చేయూత వివరాలు తెలియజేస్తూ జిల్లాలో 1,99,695 మంది లబ్దిదారులకు రూ.374,42,81,250 లు వారి ఖాతాలకు జమ అవుతుందన్నారు. జివియంసి పరిధిలో రూ.118,37,62,500లు నమోదవుతుందని చెప్పారు. ఎస్.సి. కార్పొరేషన్ ద్వారా 18,583 మంది లబ్దిదార్లకు, ఎస్.టి. కార్పొరేషన్ ద్వారా 28,811 బి.సి. కార్పొరేషన్ ద్వారా 1,48,810 మందికి, మైనార్టీ కార్పొరేషన్ ద్వారా 3,491 మందికి చేయూత పథకంలో లబ్ది చేకూరినట్లు తరువాయి 2లో..



# శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు విడుదల



తిరుమల: జూలైకి సంబంధించిన రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను మంగళవారం ఉదయం తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) ఆన్‌లైన్‌లో విడుదల చేసింది. రోజుకు 5 వేల టికెట్ల చొప్పున అందుబాటులో ఉంచారు. వీటితో పాటు జూలైకి సంబంధించిన గదుల కోటాను ఈనెల 23న బుధవారం ఉదయం 9 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. https://tirupatibal-aji.ap.gov.in/ వెబ్‌సైట్‌లో భక్తులు టికెట్లు, గదులను బుక్ చేసుకోవచ్చు.

# యువతి అత్యాచార కేసులో పురోగతి

## హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత



గుంటూరు: గుంటూరు జిల్లా యువతి అత్యాచారం కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఘటనకు సంబంధించి అనుమానితులను పోలీసులు విచారిస్తున్నారని హోంశాఖ మంత్రి మేకతోటి సుచరిత తెలిపారు. ఇప్పటికే పోలీసులు చాలా మందిని విచారించారని, ఇద్దరు అనుమానితులను అదుపులోకి తీసుకున్నారని పేర్కొన్నారు. బాధితురాలి స్టేట్‌మెంట్ కూడా రికార్డు చేస్తామని, దర్యాప్తు అనంతరం నిందితులను మీడియా ముందు ప్రవేశపెడతామని ఆమె పేర్కొన్నారు. కాగా గుంటూరు జిల్లా తాడేపల్లి రూరల్ మండలం సీతానగరం పుష్కర ఘాట్ సమీపంలో శనివారం రాత్రి(జూన్ 19) నర్సింగ్ విద్యార్థినిపై అత్యాచారం జరిగిన విషయం విదితమే. నిందితుల గొంతు విన్నా గుర్తు పడతానని బాధితురాలు చెబుతుండటంతో అనుమానితుల వాయిస్ బాధితురాలికి వినిపించి నిందితులను నిర్ధారణ చేసుకోవాల్సి ఉందని మంత్రి సుచరిత అన్నారు. ప్రతిపక్షాలు ఇప్పటివరకు నిందితులను పట్టుకోలేదని కామెంట్ చేస్తున్నాయని, తమ ప్రభుత్వం నిజమైన నిందితుల్ని పట్టుకొని కఠిన శిక్ష పడేలా చూస్తుందని స్పష్టం చేశారు. ఎవరిని పడితే వారిని అమాయకుల్ని కేసులో ఇరికించడానికి ప్రభుత్వం సిద్ధంగా లేదని అన్నారు. మహిళల తరువాయి 2లో..

# ఈ నెల 30న ఏపీ మంత్రి మండలి సమావేశం

సచివాలయం : ఈ నెల 30వ తేదీన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మంత్రి మండలి సమావేశం జరగనుంది. సచివాలయంలోని ఒకటో నెంబర్ బ్లాక్ లో ఉన్న కేబినెట్ హాల్ లో ఈ సమావేశం జరగనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్ తెలిపారు. ఈ నెల 30 వ తేదీ ఉదయం 11 గంటల నుంచి రాష్ట్ర మంత్రి మండలి సమావేశం ప్రారంభం కానున్నట్లు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన తెలిపారు.

# కొత్తగా 4,169 కోవిడ్ కేసులు

## బులెటిన్ విడుదల చేసిన వైద్యారోగ్య శాఖ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 74,453 పరీక్షలు నిర్వహించగా.. 4,169 కేసులు నిర్ధారణ అయ్యాయి. తాజా కేసులతో కలిపి ఇప్పటివరకు రాష్ట్రంలో 18,57,352 మంది వైరస్ బారినపడినట్లు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ వెల్లడించింది. గడిచిన 24 గంటల వ్యవధిలో కొవిడ్ వల్ల 53 మంది బాధితులు ప్రాణాలు కోల్పోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా మృతుల సంఖ్య 12,416కి చేరింది. 24 గంటల వ్యవధిలో 8,376 మంది బాధితులు కోలుకోవడంతో రాష్ట్ర వ్యాప్తంగా తరువాయి 2లో..






35వ వార్డు లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మన ప్రియతమ నాయకులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ముందు హామీ ఇచ్చిన చేయూత పథకం ద్వారా 45 నుండి 60 సంవత్సరాలు వరకు అక్క చెల్లెమ్మలకు మంగళవారం రెండో విడత చేయూత పథకం కింద 18750 రూపాయలు బ్యాంకులో పడిన శుభ సందర్భంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లిగణేష్ కుమార్ ఆదేశాల మేరకు 35వ వార్డు పార్టీ కార్యాలయం నందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 35వ వార్డు అధ్యక్షులు అలుపన కనకరెడ్డి ఆధ్వర్యంలో లబ్ధి పొందిన అక్క చెల్లమ్మలు అందరూ వచ్చి వైయస్ జగన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు ఎ.ఆది విష్ణురెడ్డి, యస్కె యాసీన్, బొగ్గు శ్యాము కొణతాల శ్రీనివాస్, నాయన గోవింద్ రెడ్డి, బత్తుల రాము, రవి, రాంబాబు పి,రమణమ్మ, కనకమ్మ, నగేష్, ఈశ్వర్రావు, అభిద, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల తల్లులకు పౌష్టికాహారం, వ్యాక్సినేషన్ పై పలు సూచనలు ఇస్తున్న డాక్టర్ సువర్ణ



తాటిచెట్ల పాలెం : గ్రేటర్ విశాఖ ఉత్తర నియోజకవర్గం 46 వార్డు మధుసూదన్ నగర్ సచివాలయంలో డాక్టర్ సువర్ణ సారథ్యంలో పిల్లల తల్లులకు పౌష్టికాహారం కొరకు మరియు వ్యాక్సినేషన్ పై సలహాలు అందరికీ చెబుతూ మంగళవారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జివిఎంసి డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ విచ్చేసి ఆరోగ్యభద్రతపై పిల్లల తల్లులకు సూచనలు సలహాలు కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు పెడుతూ ప్రజలు ఆరోగ్య భద్రతపై దృష్టి సారించి కరోనా మహమ్మారిని తరిమికొట్టడానికి ఇలాంటి సలహాలు సూచనలు ఇస్తూ ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజలు ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలనే దేయ్యంతో జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారన్నారు.

జగన్ లక్ష్యం అలాగే ప్రతి ఒక్కరు కూడా పరిణామాన్ని తరిమికొట్టడానికి భౌతిక దూరంపాటించి ,మాస్కులు ,శానిటేర్ వాడుతూ ప్రతి ఒక్కరూ వినియోగించుకొని మన ప్రాణాన్ని భద్రంగా ఉంచుకోవాలని ఈ కార్యక్రమంలో డాక్టర్ సువర్ణ మరియు సచివాలయం సిబ్బంది మరియు వాలెంటర్లు ,కె.చిన్నా స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ పండుగ మహోత్సవం



గాజువాక: నియోజకవర్గం 76వ వార్డు స్వతంత్ర నగర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పరదేశమ్మ తల్లి అమ్మవారి జాతర అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామునుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న 76వ వార్డు వైస్సార్సీపీ ఇంచార్జి దొడ్డి రమణ

మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలందరికీ ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అలాగే ఈ కరోన కష్ట కాలంలో ప్రజలందరూ సోషల్ డిస్టెన్స్ పాటిస్తూ మాస్క్ ధరించి చేతులు సానిటేజర్ చేస్తూ ఉండాలని తగు జాగ్రత్తలు పాటిస్తూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని చెప్పారు.

ఈ కార్యక్రమంలో అండిబోయిన సన్నీ, స్వతంత్ర నగర్ కాలనీ కమిటీ సభ్యులు గాలి బాబురావు, వార చైతన్య, గాలి వరహాలు,గెదల సూరినారాయణ, కాకుల్ల మురళి,కరుణ సింగ్,కమల్ సింగ్,నాయుడు సుధాకర్,కాదా వెంకటేష్,కాదా నరేష్,గాలి పావని,నాయుడు సాయి మరియు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిరీష హత్యకు కారకులైన వారిని చట్టపరంగా శిక్షించాలి



గాజువాక: కడప జిల్లా బద్వేలు మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన గొడుగునూరు శిరీష ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం నుండి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గాజువాక కూడలి లో ధర్నా ను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ బి సి చైతన్య సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఈ ధర్నా లో సమితి ప్రతినిధులు మాట్లాడుతూ

అంగబలం ఆర్థిక బలం లేక కష్టాన్ని కులవృత్తిని నమ్ముకొని ఉన్నత చదువులు చదివించాలని సంకల్పంతో ఉన్న వెనుకబడిన తరగతుల నాయి బ్రాహ్మణ కమ్యూనిటీకి చెందిన కడప జిల్లా బద్వేలు మండలం చింతలచెరువు గ్రామానికి చెందిన గొడుగునూరు శిరీషను కిరాతకంగా చంపిన వారిని కాలయాపన కాకుండా కఠిన శిక్ష విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం కోరుతూ ఈరోజు ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అధికారుల ద్వారా ప్రభుత్వానికి మెమోరాండం ఇస్తున్నామన్నారు. ఇందులోభాగంగా గాజువాక తహాశీల్దార్ కి న్యాయం కోసం వినతిపత్రాన్ని అందజేసినట్లు తెలియజేశారు.

1. హంతకులను కాలయాపన కాకుండా కఠినంగా శిక్షించాలి
2. ప్రభుత్వం శిరీష కుటుంబానికి యాభై లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించాలి
3.శిరీష కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి అని డిమాండ్ చేస్తూ వినతిపత్రాన్ని అందజేసినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాత గాజువాక నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు పోలారావు ఉప్పలపాటి నరసింహమూర్తి ఆంధ్రప్రదేశ్ బీసీ చైతన్య సమితి గాజువాక అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి చిరంజీవి, కృష్ణ, కోండబాబు, సభ్యులు పారోజి,సతీష్, రాజు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టుల ఎదురు కాల్పుల్లో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సహాయం



విజయనగరం : జిల్లా ఎస్పీ శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్., విజయనగరం జిల్లా గాజులరేగకు చెందిన రౌతు జగదీస్ సిఆర్ పిఎఫ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ తే. 03.04.2021 దిన చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో మావోయిస్టులతో జరిగిన ఎదురు కాల్పుల్లో మరణించారు. మృతి చెందిన జగదీశ్ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచేందుకు విజయనగరం జిల్లా నుండి సిఆర్ పిఎస్లో పని చేస్తున్న సుమారు 400మంది సిబ్బంది, అధికారులు ఒక బృందంగా ఏర్పడి, సమీకరించుకున్న రూ. 2,15,000/-ల చెక్ ను జూన్ 22, మంగళవారం నాడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ బి. రాజకుమారిచేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విజయనగరం జిల్లా గాజులరేగకు చెందిన రౌతు జగదీస్ సిఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ గా చత్తీస్ లో 210

కోబా బెటాలియన్లో విధులు నిర్వహిస్తూ, ఏప్రిల్ 3న మావోయుస్టులతో జరిగిన ఎదురు కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారన్నారు. మరణించిన రౌతు జగదీస్ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకొనేందుకు జిల్లా నుండి సిఆర్ పిఎస్లో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది ముందుకు రావడం, వారిలో ఐక్యతను తెలుపుతుందన్నారు. సమీకరించిన మొత్తం జగదీష్ కుటుంబానికి ఆర్థికంగా ఉపయోగపడుతుందని, బిడ్డను కోల్పోయిన కుటుంబానికి సిఆర్ పిఎఫ్ సిబ్బంది, అధికారులు అండగా నిలవడం ఒక శుభపరిణామమన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చిన సిఆర్ పిఎఫ్ అధికారులు, సిబ్బంది సమక్షంలో మృతి చెందిన రౌతు జగదీష్ తల్లిదండ్రులు సింహాచలం, రమణమ్మలకు జిల్లా ఎస్పీ బి. రాజకుమారి అందజేసారు.

ఈ కార్యక్రమంలో సిఆర్ పిఎఫ్ రిటైర్డ్ డిప్యూటీ కమాండెంట్ కె.జి.రావు, సిఆర్ ఫిఎఫ్ హెడ్ కానిస్టేబల్ ఎం.శ్రీరాంమూర్తి, కానిస్టేబుళ్ళ ఎస్.సంతోష్ కుమార్, సిఆర్ ఫిఎఫ్ ఐజి కార్యాలయంలో పని చేస్తున్న సురేష్, పి.వినోద్ కుమార్, పి.వెంకటరావు మరియు రౌతు జగదీష్ తల్లిదండ్రులు రౌతు సింహాచలం, రమణమ్మ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## కుటుంబానికి మహిళలే రథసారధులు

రూ.9వేల కోట్ల సాయం, ఆర్థిక సాయంతో పాటు జీవనోపాధికి తోడ్పాటు అందిస్తున్నామని సీఎం జగన్ అన్నారు. అమూల్, రిలయన్స్, పీ అండ్ జీ, ఐటీసీ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నామని, 78వేల మంది అక్కచెల్లెమ్మలు కిరాణా షాపులు పెట్టుకోగలిగారని సీఎం జగన్ తెలిపారు. లక్షా 19వేల మహిళలు ఆవులు, గేదెలు కొనుగోలు చేశారని, లీటర్ పాలకు అదనంగా రూ.15 వరకు లబ్ధి జరిగేలా కార్యాచరణ చేపట్టామని తెలిపారు. కంపెనీలు, బ్యాంకులతో లబ్ధిదారుల అనుసంధానంపై కాల్ సెంటర్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

**కేబినెట్లోనూ మహిళలకు ప్రాధాన్యత**

కేబినెట్లోనూ మహిళలకు ప్రాధాన్యతఇచ్చామని, దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు నామినేటెడ్ పదవులను కేటాయించామని సీఎం జగన్ అన్నారు. ప్రతి రంగంలో అధిక శాతం మహిళలకు ప్రాతినిథ్యం కల్పించామని, వారి కోసం దిశ, అభయం యాప్ తీసుకొచ్చామని తెలిపారు. మహిళల రక్షణ కోసం దిశ చట్టం చేశామని, వారి రక్షణకై దిశ పోలీస్స్టేషన్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయంలో మహిళా పోలీసులను నియమించామని, వారికోసం ప్రత్యేకంగా 900 మొబైల్ టీమ్స్ ఏర్పాటు చేశామని సీఎం జగన్ చెప్పారు. 45 నుంచి 60 ఏళ్ల వయసు ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ మహిళలకు ఏటా రూ.18,750 చొప్పున వరుసగా నాలుగేళ్లలో మొత్తం రూ.75,000 ఆర్థిక సాయం అందించేలా రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది వైఎస్సార్ చేయూత పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

నాలుగేళ్లలో ఈ పథకం ద్వారా మహిళలకు దాదాపు రూ.19,000 కోట్లు అందజేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. మొదటి, రెండో విడతలో కలిపి రూ.8,943 కోట్ల మొత్తం అక్క చెల్లెమ్మలకు అందజేసినట్లు అయింది. ఇప్పటికే 78వేల మందికి ఏపీ ప్రభుత్వం కిరాణా షాపులు పెట్టించింది. కిరాణా షాపుల ద్వారా ఒక్కో మహిళకు రూ.10వేల వరకు అదనపు ఆదాయం రానుంది. 1,90,517 మందికి ప్రభుత్వం గేదెలు, ఆవులు, మేకలు అందించింది. లీటర్ పాలకు అదనంగా రూ.5 నుంచి రూ.15 వరకు లబ్ధి చేకూరుతోంది. ఈ పథకం ద్వారా అందజేసే డబ్బులను ఉపయోగించుకోవడంలో మహిళలకు పూర్తి స్వేచ్ఛనిస్తూనే వారి జీవనోపాధి మార్గాలను మెరుగుపరుచుకునేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందజేస్తోంది. ఈ ఆర్థిక సహాయంతో మహిళలు కిరాణా షాపులతోపాటు గేదెలు, ఆవులు, మేకలు లాంటి జీవనోపాధి మార్గాలను ఏర్పాటు చేసుకునేందుకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు తోడ్పాటు అందజేస్తారు.

ఈ వ్యాపారాలలో మహిళలకు ఎక్కువ లాభాలు దక్కేలా అమూల్, హెచ్యూఎల్, రిలయెన్స్, పీఅండ్జీ, ఐటీసీ లాంటి దిగ్గజ సంస్థలు, బ్యాంకులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు వర్చువల్ విధానంలో పాల్గొనేలా ప్రతి గ్రామంలోని రైతు భరోసా కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టర్ల కార్యాలయం నుంచి మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యంగా చేయూత పథకం



వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో నగర మేయరు జి.వి.హరికుమారి, డిప్యూటి మేయరు బియ్యాని శ్రీధర్, జివియంసి కమిషనర్ డా.జి.సృజన, శాసన సభ్యులు గుడివాడ అమర్ నాథ్, కరణం ధర్మశ్రీ, మత్స్యకార అభివృద్ధి, సంక్షేమ కార్పొరేషన్ ఛైర్మన్ కోలా గురువులు, జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, డి.ఆర్.డి.ఎ. పి.డి. వి.విశ్వేశ్వరరావు, యు.సి.డి. పి.డి. శ్రీనివాస్, మెప్మా పి.డి. తదితరులు పాల్గొన్నారు.

## యువతి అత్యాచార కేసులో పురోగతి

భద్రతపై ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి చిత్తశుద్ధితో ఉన్నారని పేర్కొన్నారు. ఇక ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా స్పందించింది. అత్యాచార ఘటన తన మనసును కలచివేసిందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో ఎక్కడా జరగకూడదన్నారు. డీజీపీ గౌతమ్ సవాంగ్ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి సోమవారం తన క్యాంప్ కార్యాలయానికి పిలిపించుకుని ఘటనపై ఆరా తీశారు. నిందితులు ఎంతటి వారైనా సరే ఉపేక్షించకూడదని.. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాలను నియమించి దర్యాప్తు వేగవంతం చేయాలని ఆదేశించారు. మరోవైపు బాధితురాలిని పరామర్శించి ప్రభుత్వం తరపున భరోసా ఇవ్వాలని రాష్ట్ర హోం మంత్రి మేకతోటి సుచరితను, స్త్రీ శిశు సంక్షేమ శాఖ తానేటి వనితను ముఖ్యమంత్రి ఆదేశించారు. సీఎం ఆదేశాల మేరకు బాధితురాలికి ప్రభుత్వం తరపున 5 లక్షల రూపాయల పరిహారం అందజేస్తున్నట్లు ఏపీ మంత్రులు సుచరిత, తానేటి వనిత ప్రకటించారు.

## కొత్తగా 4,169 కోవిడ్ కేసులు

కోలుకున్న వారి సంఖ్య 17,91,056కి చేరినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. ప్రస్తుతం రాష్ట్రంలో 53,880 యాక్టివ్ కేసులున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 2,12,80,302 నమూనాలను ఆరోగ్య శాఖ పరీక్షించింది. అత్యధికంగా చిత్తూరులో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు.

## సచివాలయం సిబ్బందికి ఆనందయ్య మందు పంపిణీ చేసిన - కెకె.రాజు



మురళీనగర్ : విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వార్డు ASR నగర్ సచివాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం జోన్-5 సంబంధించిన సచివాలయం సిబ్బందికి ఆనందయ్య మందు పంపిణీ కార్యక్రమం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు చేతులు మీదుగా జరిగింది. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలంతా క్షేమంగా ఆరోగ్యంగా ఉండాలన్నదే వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ద్యేయమని అన్నారు. కరోనా నేపద్యంలో రెయిబవుళ్ళు పనిచేసిన ఫ్రంట్ లైన్ వారియర్స్ కి ఆనందయ్య మందు పంపిణీ చేస్తున్నామని అన్నారు.

ఈ మందు తీసుకున్నప్పుడు మందు మాంసహారం తీసుకోకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు,జోన్-5 పీడితల్లి, కార్పొరేటర్లు ఆళ్ళ లీలవతి,పి. ఉషశ్రీ,కె.కామేశ్వరి, నీలి రవి,ఐ. రవికుమార్,టి.లక్ష్మి ప్రసన్న రెడ్డి, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బంగారమ్మ వార్షిక పండగ

**- పైడితల్లి అమ్మ మారువారం పండుగ**

**- అమ్మవార్లకు గ్రామ ప్రజలు, భక్తులు పూజలు**



సింహాచలం : అడివివరం గ్రామదేవత శ్రీ బంగారమ్మ వారి వార్షిక పండగ మంగళవారం వైభవంగా జరిగింది. ఉదయం నుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయానికి తరలివచ్చి అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరలు, రవికలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. పాత అడివివరంలోని అమ్మవారి సతకంపట్టు వద్దకు కూడా భక్తులు భారీగా తరలివెళ్లి మొక్కులుతీర్చుకున్నారు. అప్పన్న ధర్మ కర్తల మండలి ప్రత్యేక ఆహ్వా నీతులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, వైజాగ్ జర్నలిస్ట్ ల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు దంపతులు, 98 వార్డ్ కార్పొరేటర్ పీ వీ నరసింహం తదితరులు అమ్మవారి సన్నిధిలో పూజలు చేశారు. పైడితల్లమ్మ వారి దేవాలయంలో కూడా మారువారం పూజలు సంప్రదాయంగా జరిగాయి. గతవారం వీలుపడని గ్రామస్థులు అమ్మవారికి ఈవారం మొక్కులు చెల్లించుకున్నారు. పైడితల్లమ్మ వారి పండగ సందర్భంగా గతవారం సమన్వయ లోపంతో తలెత్తిన ఇబ్బందులను ఈవారం ఈవో సూర్యకళ ప్రత్యక్షంగా పర్యవేక్షించి చక్కదిద్దారు. కరోనా నేపథ్యంలో ఈవో ఆమె ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. అమ్మవారి సన్నిధిలోకి వెళ్లి మొక్కులు చెల్లించుకునే అవకాశం కల్పించడంతో భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. దేవస్థానంతో పాటు బంగారుతల్లి యూత్ ఫ్రెండ్స్ ప్రతినిధులు భక్తులకు పొంగలి, పులిహోర, చక్కెరపొంగలి ప్రసాదాలను పంపిణీచేశారు. దేవస్థానం ఏ ఈఓ ఇజ్జిరోతు శ్రీనివాసరావు.. సుపరెండెంట్ ముద్దాడ రమణ.. సొసైటీ అద్యక్షులు కర్రిస్వామి స్థానిక నేతలు సతివాడ శంకరరావు దొంతల సంతోష్ ఇతర పెద్దలు పాల్గొన్నారు . నక్క చందు ఏర్పాట్లూ చూశారు.. పైడితల్లి అమ్మవారి మారువారంపండుగ ఘనముగా జరిపించారు.. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు..

# చిరువ్యాపారులకు అండగా నిలిచిన సీఎం జగన్

## జీవీఎంసీ 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు



విశాఖపట్నం : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాదయాత్ర లో ఇచ్చిన హామీ ప్రకారం చిరు వ్యాపారులకు అండగా నిలిచి సహాయం చేస్తున్నారని జీవీఎంసీ 32 వ వార్డు కార్పొ రేటర్ కందుల నాగ రాజు అన్నారు. వార్డులో మంగళ వారం జగనన్న తోడు పథకం లో ఎంపికైన అర్హులైన 61 మంది చిరువ్యాపారులకు రుణాలు కందుల నాగరాజు అందచేశారు.ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ చిరు వ్యాపారులు, తోపుడు బండ్ల వ్యాపారులు, చేతి వృత్తుల వారికి ఈ పథకం ద్వారా సహాయం చేస్తున్నట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ఉదార స్వభావంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని తెలిపారు. చరిత్రలో ఎవ్వరు చెయ్యని విధంగా అందరికీ ఉపయోగపడే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్మోహన్ రెడ్డిదే అన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు, అభిమానుల సమక్షంలో జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసారు. జై జగన్ అనే నినాదాలతో లబ్ధిదారులు, అభిమానులు, కార్యకర్తలు ఆ ప్రాంతాన్ని హోరెత్తించారు. అనంతరం వార్డు సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు ఆనందయ్య కరోనా ఆయుర్వేద మందును కందుల నాగరాజు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీఓ ప్రభావతి,కే. రమేష్, పీ.నేల బాబు, లారా, అశోక్, డీ.వర,ఉమ, ఆదిబాబు, రవి, సత్తిబాబు, జానకి,విజయ, దేవకీ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్స్ హెల్ప్ సామాజిక గ్రంథాలయంకు భూమి పూజ



భీమునిపట్నం : టీచర్స్ హెల్ప్ గ్రూప్ ఆధ్వర్యంలో రేవిడి గ్రామంలో టీచర్స్ హెల్ప్ సామాజిక గ్రంథాలయం భూమి పూజకు పునాదిరాళ్లు గ్రామ ప్రెసిడెంట్ కోన రమణ వేశారు. ఈ కార్యక్రమానికి టీచర్స్ హెల్ప్ గ్రూపు సభ్యులు మంత్రిప్రగడ సత్య బాపిరాజు, ముత్యాలరావు, మరగడ అప్పారావు వైయస్సార్ సిపి నాయకులు శీర సూరప్ప డు,మజ్జి శంకర్, రెడ్డి శ్రీను, ఒమ్మి పైడి నాయుడు, శ్రీనివాస యువజన సేవా సంఘం అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు ఇంద్ర రావు,గ్రామ వాలంటీర్ శ్రీనివాస రావు హాజరయ్యారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కోన రమణ మాట్లాడుతూ సామాజిక స్పృహ ఉన్న టీచర్స్ హెల్ప్ ఈ గ్రంథాలయ నిర్మాణానికి పూనుకోవడం అభినందనీయమని, టీచర్స్ హెల్ప్ గ్రంథాలయానికి అన్ని రకా లుగా సహాయం అంది స్తానని తెలిపారు.

### జగన్ మోహన్ రెడ్డి పాలనలో

# రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారు

## వైసీపీ యువనేత ద్రోణంరాజు శ్రీవాత్సవ



విశాఖపట్నం : మనసున్న మారాజు జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని వైసీపీ యువనేత ద్రోణంరాజు శ్రీవాత్సవ అన్నారు. మంగళవారం జీవీఎంసీ 35 వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు ఆధ్వర్యంలో వై ఎస్స్ ఆర్ చేయూత రెండవ విడత పథకం కింద నిధులు విడుదలైన సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞత పూర్వకంగా వేడుకలు నిర్వహించారు.వై ఎస్స్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.వైస్సార్ విగ్రహం దగ్గర జరిగిన ఈ వేడుకల్లో పలువురు మహిళలు, లబ్ధిదారులు ఆనందోత్సాహాలతో పాల్గొని జగన్ మోహన్ రెడ్డి కి కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవాత్సవ మాట్లా డుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలను దగ్గర నుంచి చూసి అధికారంలోకి రాగానే అన్నివర్గాల వారికీ సహాయం చేస్తున్నారన్నారు. విల్లూరి భాస్కర రావు మాట్లాడుతూ దాదాపు 23 లక్షల మంది అక్కా చెల్లెళ్ళకు 4339 కోట్ల రూపాయలు సహాయం చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపారని కొనియాడారు. తొలివిడత సహాయంతో 78 వేల మంది మహిళలు కిరాణా షాపులు,ే గదెలు, ఆవులు, మేకలు వంటివి కొనుగోలు చేసి స్వయంఉపాధి పొందు తున్నారన్నారు.

అనంతరం లబ్ధిదారులు, మహిళా అభి మానులు కార్యకర్తల కేరింతల మధ్య కేకు కట్ చేశారు. జగన్ చిత్రపటానికి, వైస్సార్ విగ్రహానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకలకు అధికసంఖ్యలో ద్రోణంరాజు అభిమానులు, వైస్సార్సీపీ కార్యకర్తలు హాజరై జై జగన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# విధి నిర్వాహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

## దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి



పాడేరు : ముంచంగిపుట్టు మండలం దారెల గ్రామ పంచాయతీ లో సచివాలయ సిబ్బంది తో సమావేశమై విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కట్టిన చర్యలు తప్పవని దిశ నిర్దేశం సర్పంచ్ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గరా జీతం తీసుకుంటూ తమ విధి నిర్వహణలో ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తే ఐటీడీఏ పీఓ ఎంపిడిఓ దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకుంటామని ప్రజలకు ఎప్పుడు జవాబుదారీతనం ఉండాలని పై అధికారులకు సెలవు తీసుకోకుండా నిర్లక్ష్యంగా విధుల హాజరు కాకుండా ఉన్నవారిని ఒక రోజు జీతం కోత విధించాలని విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిని సోకాస్ నోటీస్ ఇవ్వాలని పంచాయితీ సెక్రటరీ నీ సర్పంచ్ పాండురంగ స్వామి ఆదేశించారు పంచాయితీ అభివృద్ధికి అందరూ సహకరించాలని అల సహకరించని వారు ఈ పంచాయితీకి అక్కరలేదని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ప్రజతో మమేకమై పని చేయాలని ప్రజల నుండి అందరూ మంచి పేరు సంపాదించుకోవాలని ప్రజలకు సచివాలయం చుట్టూ తిప్పుతు ఉంటే సహించేది లేదని మనం ఇచ్చే సమాధానం ప్రజలకు సంతృప్తి కరంగా ఉండాలని సర్పంచ్ అన్నారు అనంతరం అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా పోస్టు ఆఫీస్ అవరణం సీత ఫలం మొక్క నాటి ప్రజా ఆరోగ్యనికి ఎంతో శ్రేయస్కరం అని యోగ చేయటం వల్ల ఉల్లాసంగా ఉత్సాహంగా ఉండటమే కాకుండా మనిషి ఆయుషు పెరుగే అవకాశం ఉందని సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అరవింద్, పోస్ట్ మాస్టర్ జయరాజు, సచివాలయ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# సంక్షేమ మహిళా పక్షపాతి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి

### చేయూత టెంటు కు దూరంగా సచివాలయ ఉద్యోగులు ఊసులు - పట్టనట్టు ఉన్న అధికారులు



విశాఖ జిల్లా (నర్సీపట్నం) : సంక్షేమ పథకాల అమలులో మహిళలకు పెద్దపీట వేస్తూ మహిళా పక్షపాతి గా పేరు గాంచిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్య వాదాలు అంటూ.. నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ జగనన్న చేయూత పంపిణీ కార్య క్రమంలో జ్యోతి ప్రజ్వలన చేసి సభను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి వచ్చిన పార్టీ అధ్యక్షులు, టౌన్ పార్టీ ప్రెసిడెంట్ కోనేటి రామకృష్ణ, మున్సిపల్ చైర్ పర్సన్ గుడ బండి ఆదిలక్ష్మి తదితరులు ప్రసంగించారు. అనంతరం నాలుగు మండలాల్లో నాయకులకు వారి గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులకు ప్రత్యేకంగా చెక్కులను పంపిణీ చేయించారు. జగనన్న చేయూత ఆన్లైన్ పేమెంట్ కావడంతో ఎమ్మెల్యే ప్రసంగం అనంతరం మహిళలు సభను విడిచి వెళుతుండడం గమనించి కొంతమంది వైసీపీ నాయకులు జాగ్రత్తలు తీసుకున్నారు. ఇదే సమయంలో ఏమీ పట్టనట్టు సచివాలయం సిబ్బంది గుంపులు గుంపులుగా విడిపోయి తమ సొంత కార్యకలాపాల్లో నిమగ్నమైపోయారు. మహిళలను సమీకరించి కూర్చొబెట్టడంలో అధికారులు విఫలమయ్యారని స్పష్టంగా అర్థమైంది స్టేజి పై ఉన్న వార్కి. స్థానిక ఎమ్మెల్యే సున్నితంగా, నిశితంగా వ్యవహరించడం వలన వీరు ఆడింది ఆట పాడింది పాటగా మారుతోంది అనీ పార్టీ నాయకులు గుస గుస లాడారు. పార్టీ నాయకులు చైర్పర్సన్ మాట్లాడిన తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళలకు ఇచ్చిన మాట కోసం నవరత్నాలను ప్రవేశపెట్టి అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. రైతు భరోసా, చేయూత పథకాలు, కరోనా సమయంలో ఉచిత బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలు వల్ల ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోవడానికి కారణం అన్నారు. ఒకటో వార్డు నుండి పైలా కాసులమ్మ ఎమ్మెల్యేకు పీఏ గా వ్యవహరిస్తున్న "బాబు"ను చాలా సౌమ్యుడు, వెంటనే ఫోన్ ను ఆన్సర్ చేసి సమాధానం చెబుతాడు అని చెప్పడంతో సభంతా గొల్లుమంది. ఎమ్మెల్యే చాలా ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ఎంపీడీవోలు, ఐకేపీ అధికారులు, మెప్మా అధికారులు, పార్టీ నాయకులు, సర్పంచులు పాల్గొన్నారు.

# నిత్యసేవకుడు సూర శ్రీనివాసరావు

## ఏపీ అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం



ఆమదాలవలస : కరోనా కష్టకాలంలో 40 రోజుల్లో 22000 మందికి భోజనాలు, 5000 మందికి పైగా నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన సూర శ్రీనివాసరావు కరోనా సమయంలో ఆహారం లేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు తన వంతు సాయంగా నిత్యావసర సరుకులను, భోజనాలును వితరణ చేస్తున్న సూర శ్రీనివాసరావు సేవలు ప్రశంసనీయం అని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలస స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో సూర శ్రీనివాసరావును స్పీకర్ తమ్మినేని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని గత 40 రోజులుగా పేద ప్రజలకు, కొవిడ్ పేషెంట్ల సహాయకులకీ భోజనాలును పంపిణీ చేసారని అదే విధంగా పట్టణంలోని ఉన్న ప్రయివేటు పాఠశాలల ఉపాధ్యాయులకు, బార్ అసోసియేషన్ సభ్యులుకు, పేద కళాకారులకు 10 రకాల నిత్యావసర సరుకుల కిట్లును అందించిన సూర శ్రీనివాసరావు నిత్య సేవకుడు అని స్పీకర్ తమ్మినేని సీతారాం కొనియాడారు. సన్మానం అందుకున్న సూర శ్రీనివాసరావు మాట్లాడుతూ తను 40 రోజులుగా చేస్తున్న సేవలను గుర్తించి స్వయంగా శాసనసభ స్పీకరే తనను సన్మానించడం ఆనందంగా ఉందని ఈ సన్మానం నాలో సమాజంలోని పేదల పట్ల మరింత బాధ్యతను పెంచినట్లు అయిందని అన్నారు. స్పీకర్ తమ్మినేని సీతారాంకు సూర శ్రీనివాసరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యుఎన్ఐడిఓ నిపుణుల కమిటీ సభ్యునిగా పురుషోత్తం

## అభినందించిన వీసీ ఆచార్యపి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఆంధ్రాయూనివర్శిటీ : యునైటెడ్ నేషన్స్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(యుఎన్ఐడిఓ) నిపుణుల బృందం సభ్యునిగా ఏయూ డిపిఐటి- ఐపిఆర్ చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం నియమితులయ్యారు. ఇన్నోవేషన్ చాలెంజ్ ప్రోగ్రాంలో భాగంగా 'లో కార్బన్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ '(ఎఫ్ఎల్‌సిటిడి) ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను పరిశీలించే నిపుణుల బృందం సభ్యునిగా డాక్టర్ పురుషోత్తం సేవలు అందిస్తారు.

ఈ సందర్భంగా డాక్టర్ హనుమంతు పురుషోత్తంను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్‌ను అభినందించారు.

# మహిళల ఆర్థిక స్వావలంబన, బంగారు భవిత కోసం వైయస్సార్ చేయూత

**- కె కోటపాడు ప్రజా సంకల్ప యాత్ర లో మహిళలకు జగనన్న భరోసా**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ**



వైయస్సార్ చేయూత చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ

చోడవరం : మహిళల ఆర్థిక స్వావలంబన, బంగారు భవిత కోసం వైయస్సార్ చేయూత ఎంతో దోహదపడుతుందని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. పట్టణంలోని వైసీపీ కార్యాలయం హాలులో వెలుగు చోడవరం ఏరియా కోఆర్డినేటర్ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో....

వైయస్సార్ చేయూత రెండో విడత పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మశ్రీ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45 ఏళ్ల నుండి 60 ఏళ్ల వయసు గల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లైన 24 లక్షల మంది మహిళలకు రెండవ విడతగా 4, 400 కోట్ల రూపాయలను వారి యొక్క బ్యాంకు ఖాతాల్లో నేరుగా నగదును ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జమ చేయడం జరిగింది అన్నారు.

ఎన్నికల ముందు జగన్మోహన్ రెడ్డి గంధ వరం నుండి కే కోటపాడు వరకు చేపట్టిన ప్రజా సంకల్ప యాత్రలో ఇక్కడి మహిళల కష్టాలను చూసి కే కోటపాడు బహిరంగ సభలో ఈ వైయస్సార్ చేయూత ప్రకటన చేశారని, అనుకున్న విధంగానే ఈ పథకాన్ని అమలు చేశారన్నారు.

మొత్తం నాలుగు విడతల్లో ఒక్కొక్కరికి 75000 రూపాయలు అందే విధంగా ఏడాదికి 18, 750 రూపాయల చొప్పున గత ఏడాది మొదటి విడత జమ చేయగా, ఈ ఏడాది రెండో విడతగా మరొక 18, 750 నగదు చెల్లించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి నిలిచారని ప్రశంసించారు. అనంతరం వైయస్సార్ చేయూత చెక్కును మహిళలకు అందజేశారు . ఈ కార్యక్రమంలో.....

వైసిపి నాయకులు ఏడువాక సత్యారావు, బొడ్డేడ సూర్యనారాయణ, పుల్లేటి వెంకటరావు, జ్యోతుల నెహ్రూ, ఓరుగంటి నెహ్రూ, గాడి అప్పారావు, శ్రీనివాస్, సూరిశెట్టి నాగ దుర్గ గోవిందా, చందు రాంబాబు, వార్డ్ మెంబర్ రాజు, సకలా సూరిబాబు, చోడవరం వెలుగు ఏ పి ఎం ఆదినారాయణ, రోలుగుంట, రావికమతం, బుచ్చయ్య పేట, చోడవరం మండలానికి చెందిన వెలుగు సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## భాషా నైపుణ్యాలపైనే దృష్టి

ఈ మధ్య ఒక వీడియో వైరలయింది. అందులో ఆరేండ్ల వయస్సు పాప తన వయస్సు వారికి, ఇతర పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు ఒకటి తరువాత ఒకటి సబ్జెక్టులు గుప్పిస్తుంటే ఎంత కష్టంగా ఉందో ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చక్కగా వివరించింది. నిజానికి ఆమె ముద్దు మాటల్లో మన విద్యావ్యవస్థలో ఉన్న లోపాలు, చేయవలసిన మార్పులు తెలుస్తున్నాయి.

భాష నేర్చుకోవటం, సాంకేతిక అంశాలు నేర్చుకోవటం కంటే భిన్నంగా ఉంటుంది. దానికి హృదయ స్పందన అవసరమవుతుంది. ఇది పాఠశాల స్థాయిలోనే ఎదుగుతున్న వయస్సు వారికి అబ్బుతుంది. 14 సంవత్సరాల తర్వాత భాషలు నేర్చుకోవటం కష్టమవుతుందని పరిశోధనలు నిరూపించాయి.

మన దేశం ఒకే భాషా సంస్కృతుల వ్యవస్థ కాదు. శతాబ్దాల తరబడి వివిధ రాజ్యాలుగా ఉండి, వివిధ భాషలు, సంస్కృతులు, విదేశీ దండయాత్రల ఫలితంగా వివిధ మతాలు ఏర్పడిన వైవిధ్యభరిత ఉపఖండం. ఇంగ్లీషు ద్వారా బోధన మొదలైన తరువాత 1947 దాకా రాజకీయ కారణాలతో ప్రాంతీయ భాషలను కొంతవరకు నిర్లక్ష్యం చేయటం జరిగింది. అయితే విద్య అందరికీ అందించటంలో విఫలమైన (స్వాతంత్ర్యానంతరం కూడా) ప్రభుత్వాల వల్ల ఈ భాషలకు మేలు జరిగి, ఇంకా వాడుక భాషలుగానే ఉన్నాయి. కానీ ఈ వైవిధ్యాన్ని అర్థం చేసుకోని విద్యావేత్తల వల్ల సమాజంలో చాలా ప్రతికూలతలు, వైరుధ్యాలు పెరిగాయి. భాషల ఔన్నత్యంపై అవగాహన ఉన్న విద్యావేత్తలు ఈ డబ్బు ఏండ్లుగా మొత్తుకుంటున్నా భాషా బోధన మెరుగుపడలేదు, భాషా విధానాన్ని సరిగా రూపొందించలేదు. ఈ వైఫల్యం వ్యాసం మొదట్లో చెప్పిన పాప వీడియోలో తేటతెల్లమైంది. నిజానికి కొవిడ్ మహమ్మారి చాలా విషయాల్లో మన కళ్ళు తెరిపించింది. ఈ ఏడాది కాలం ఆన్‌లైన్ టీచింగ్‌తో మనం పాఠశాల విద్యార్థులను ఎలా తీర్చిదిద్దగలిగి ఉండవచ్చో విశ్లేషిద్దాం!

మన దేశంలో ప్రతి విద్యార్థి ఎదుర్కొనే సమస్య భాషా నైపుణ్యాలు. ప్రపంచ భాష అయిన ఇంగ్లీషు తప్పనిసరిగా నేర్చుకోవలసినదే. దానికి తోడు దేశ భాష నేర్చుకోవాలి. అయితే దేశంలో చాలామందికి ఎందుకూ పనికిరాని హిందీని రాష్ట్ర భాషగా నిర్ణయించటం వల్ల విద్యావ్యవస్థ మీదే కాక చిన్నపిల్లల వ్యక్తిత్వ వికాసం మీద కూడా దెబ్బ పడింది. దాని బదులు సంస్కృతం, ఉర్దూ భాషలను రాష్ట్ర భాషలుగా గుర్తించి వాటిలో ఒకటి, ఇంగ్లీషు, మాతృభాషలను త్రిభాషా సూత్రంలో చేర్చి ఉంటే ఇంత గందరగోళ పరిస్థితి ఉండేది కాదు. ఎందుకంటే ఉర్దూ మాతృభాష అయినవారు మూడో భాషను ఎన్నుకోవచ్చు. అది పర్షియన్ గానీ, అరెబిక్ గానీ అవ్వచ్చు. ఇతర భారతీయ భాషలన్నీ సంస్కృతం నుంచి పుట్టినవే గనుక వారికీ సులభమయ్యేది. పైగా పాఠశాల స్థాయిలో సంస్కృతం నేర్చుకోవడం వల్ల ముఖ్యమైన లాభాలు రెండున్నాయి. ఒకటి సంస్కృత భాష నేర్చినప్పుడు కూడా పిల్లల వ్యక్తిత్వ వికాసానికి తోడ్పడే అంశాలే ఉంటాయి.

ఉదాహరణకు పంచతంత్ర కథలలో నీతి, నిజాయితీ, త్యాగం, మంచితనం, ధైర్యం, సమాజ స్పృహ ఉంటాయి. మోసం, అసత్య ప్రవర్తన, చెడు మొదలైన వాటిని ఎట్లా రూపుమాపాలి వంటి అంశాలు ఉంటాయి. వీటిని చదువడం వల్ల పిల్లల వ్యక్తిత్వం అలవోకగా ఎదుగుతుంది. మంచీ-చెడూ, ధర్మం-అధర్మం, నీతి-అవినీతి మధ్యనున్న వ్యత్యాసం అర్థం చేసుకోవటమే కాక మంచి వ్యక్తులుగా వారిని రూపుదిద్దుకునేట్టు చేస్తాయి ఈ కథలు. ఇంకా సుభాషితాలు ఒక్కో పద్యం ఒక్కో రత్నం. అయితే వీటిని పాఠశాల స్థాయిలో చెప్పాలంటే భాషా నైపుణ్యాల బోధన మీద కూడా దృష్టి ఉండాలి. ఇది జరిగితే పిల్లలు తమ సంస్కృతిని అవగాహన చేసుకుంటారు. ఇంగ్లీష్ మీడియంలోనే చదువుకున్న తమిళ, మలయాళ విద్యార్థులకు, తెలుగు విద్యార్థులకు ఉండే వ్యత్యాసం చూస్తే ఈ విష యం అర్థమవుతుంది.

## చెరువుల అభివృద్ధికి పైలెట్ ప్రాజెక్టుగా శ్రీకాకుళం

### - మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ భేటీ



అమరావతి : మన ఊరు మన చెరువు పేరిట శ్రీకాకుళం జిల్లాలో చెరువుల పునరుద్ధరణ, అభివృద్ధికి ప్రయోగాత్మక (పైలెట్ ప్రాజెక్ట్) కార్యక్రమాన్ని చేపట్టాలని డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కోరారు. విజయవాడలోని పంచాయతీరాజ్ శాఖా మంత్రిని ఆయన క్యాంపు కార్యాలయంలో కృష్ణదాస్ ఉపాధి హామీ పనులకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. వర్షపాతాన్ని మాత్రమే నమ్ముకుని ప్రతియేటా శ్రీకాకుళం జిల్లా రైతాంగం పంటలు పండిస్తూ ఉందని, ఉపాధి నిధులతో గ్రామానికి ఒక చెరువును పునరుద్ధరించడం లేదా అభివృద్ధి చేయడం ద్వారా పెద్ద ఎత్తున వారి సాగునీటి అవసరాలను తీర్చినట్లు అవుతుందని చెప్పారు. అలాగే ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులను సాగునీటి కాలువల అభివృద్ధికి, పూడికతీతకు, స్లూయిజ్, మదుముల నిర్మాణానికి, షట్టర్లను బాగుచేయడానికీ, కాలువల లైనింగ్ చేయడానికి, గట్లు పటిష్టానికి అవసరమైన మట్టి పనికి ఉపయోగించే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ పనులు పూర్తయితే చాలావరకూ శివారు ప్రాంతాలకు సైతం సాఫీగా సాగునీటి సరఫరా చేయవచ్చని ఆదిశగా ఆదేశాలు ఇవ్వాలని కృష్ణదాస్ అన్నారు. దీనిపై స్పందించిన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆ శాఖ కమిషనర్ గిరిజా శంకర్ తో ఫోన్లో మాట్లాడారు.

డిప్యూటీ సీఎం కృష్ణదాస్ ప్రస్తావించిన అంశాలను పరిశీలించి సాధ్యాసాధ్యాలను నివేదిక రూపంలో తనకు అంద జేయాలని ఆదేశించారు.

## పారిశుద్ధ్య వారోత్సవాలు - నాల్గోవ రోజు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



పలాస : రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస మున్సిపాలిటీ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం వారం రోజులు పాటు చేపట్టిన పారిశుద్ధ్య వారోత్సవాలు-నాల్గోవ రోజు కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం పలాస మున్సిపాలిటీ 8వ వార్డుల్లో కౌన్సిలర్ పి.అజయ్ కుమార్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబు గారు, మున్సిపల్ కమిషనర్ లతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి,ఈ రెండు వార్డులకు సంబంధించి ప్రతీ వీధిలో పర్యటించి పారిశుద్ధ్యం పై ప్రజలు అవగాహన కల్పించడం జరిగింది. ఈసందర్భంగా మంత్రి క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా మన మున్సిపాలిటీని అతి సుందరంగా, పారిశుద్ధ్య రహితంగా మార్చుకోవాలని, డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా తీర్చిదిద్దాలని అధికారులకు, ప్రజలకు మంత్రివర్యులు సూచించారు.

అలాగే నర్సిపురానికి ఆనుకొని ఉన్న తాళ్లబద్ర మీదుగా ఉద్దానానికి అనుసంధానం చేసి రోడ్డు నిర్మాణానికి సంబంధించి, శ్రీ నీలకంటేశ్వర దేవాలయం అభివృద్ధికి సంబంధించి, అంతే కాకుండా గ్రామానికి ఆనుకుని ఉన్న చెరువును ఆధునీకరణ చేయడం, ఇందులో నీటిని నిల్వా చేసి ఈ నీటిని పంటపొలాలకు ఉపయోగించడం వంటి వివిధ అభివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. అంతే కాకుండా ఈ 8వ వార్డు-నర్సిపురానికి సంబంధించి లిమూడు ప్రధాన అభివృద్ధి పనులకు గాను రూ.36 లక్షల రూపాయిలు కేటాయించడం జరిగిందని, వీటిలో ప్రధాన డ్రైన్ నిర్మాణం కోసం రూ.6 లక్షల రూపాయిలు కేటాయించడం జరిగిందని, అలాగే రెండు రహదారుల నిర్మాణానికి సంబంధించి రూ.30 లక్షలు రూపాయిలు కేటాయించి ఈ వార్డుని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన రాష్ట్ర పశుసంవర్ధక పాడిపరిశ్రమాభివృద్ధి మరియు మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తోపాటు మున్సిపల్ చైర్మన్ బల్లా గిరిబాబు,మున్సిపల్ కమిషనర్, వార్డు కౌన్సిలర్ పి.అజయ్ కుమార్, శానిటేషన్ డి.ఈ, కౌన్సిలర్లు, సచివాలయం అధికారులు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## గజపతినగరం అభయాంజనేయ స్వామికి విశేష పూజలు

చోడవరం : మండలంలోని గజపతి నగరం గ్రామంలో గల అభయాంజనేయ స్వామి వారి ఆలయంలో మంగళవారం విశిష్ట పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆడారి సోమేశ్వర రావు ఆంజనేయ స్వామి వారికి సింధూరం, తమలపాకులు, నిమ్మకాయలతో ప్రత్యేక పూజలు జరిపారు. గ్రామానికి చెందిన పిల్ల రాజు, లక్ష్మీ పూజిత దంపతులు వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు జరిపి, భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. అలాగే స్వామివారి ఆలయం కు 6000 విలువగల ఎలక్ట్రికల్ ఘంటా నాదాన్ని బహూక రించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి కమిటీ సభ్యులు, హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు రుద్రరాజు రాజశేఖర్ పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించారు.



గజపతినగరం ఆంజనేయస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

## అప్పన్న అన్నప్రసాదానికి లక్ష విరాళం



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామి వారిఅన్నప్రసాదానికి గాజువాకకు చెందిన సురేష్ మంగతాయారు దంపతులు లక్ష నూటపదహారు రూపాయలు విరాళమిచ్చారు. ఈ మేరకు పీ ఆర్ ఓ ఆఫీసులోని డొనేషన్స్ కౌంటర్లో సురేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి క్యాష్ అందించ గా వారికి ఉచితదర్శనం వేద ఆశీర్వాదం కల్పించి ప్రసాదం స్వామివారి పుస్తకం అందించారు.

దర్శనం అనంతరం విరాళమిచ్చిన భక్తునికి బాండ్ అందించడం జరిగింది. తానిచ్చిన విరాళాన్ని టెంపుల్ అభిరుద్దికి ఉపయోగించాలని కోరారు.

## ఏకలవ్య పాఠశాలకు స్థల పరిశీలన



అనంతగిరి : అనంతగిరి మండలం తుమ్మనువలస, బోడగుడా గ్రామాలలో ఏకలవ్య పాఠశాల నిర్మాణానికి జేసీ వేణుగోపాలరెడ్డి స్థల పరిశీలనఈకార్యక్రమంలో, పాడేరు రెవిన్యూ డివిజన్ అధికారి శ్రీమతి లక్ష్మీ శివజ్యోతి, అనంతగిరి తహసీల్దార్,వెంకటవరప్రసాద్ సంబంధిత వీఆర్వోలు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : జ్యేష్ట ; తిథి : చతుర్దశి రా.2.47; అనూరాధ ఉ.10.59; వ.సా.4.15ల 5.45

బుధవారం 23-06-2021

**మేషం** : మీ శత్రువులే మీకు మిత్రులై సహాయ, సహకారాలను అందిస్తారు. కీలకమైన వ్యవహారాల్లో తీసుకున్న నిర్ణయాల వల్ల కష్టనష్టాలు ఎదుర్కొంటారు. వాహనం నడుపుటలో మెలకువ అవసరం. **వృషభం** : ప్రముఖులు, సన్నిహితుల కలయిక సాధ్యంకాదు. నిరుద్యోగయత్నాలు ఓ కొలిక్కి వస్తాయి. క్రయ విక్రయాలు సామాన్యం. మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి. ఆత్మీయులకు విలువైన బహుమతులు అందిస్తారు. ఉద్యోగస్తులు ఎదురుచూస్తున్న ప్రమోషన్ అందుకుంటారు. **మిథునం** : అనుకున్న పనులు కొంత ముందు వెనుకలుగానైనా సంతృప్తికరంగా పూర్తి చేస్తారు. ఎగుమతి, దిగుమతి వ్యాపారస్తులకు, జాయింటు వ్యాపారస్తుల శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. గతంలో విడిపోయిన భార్యాభర్తలు తిరిగీ కలిసే అవకాశం ఉంది. నిత్యావసర వస్తు స్టాకిస్టులకు లాభదాయకం. **కర్కాటకం** : మీ సంతానం భవిష్యత్ గురించి కొత్త కొత్త ప్రణాళికలు రూపొందిస్తారు. చిన్నతరహా పరిశ్రమలు, చిరు వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. ఉద్యోగం చేయు స్త్రీలకు దూరప్రాంతాలకు బదిలీలు అవుతాయి. శస్త్ర చికిత్స చేయునప్పుడు వైద్యులకు ఏకాగ్రత అవసరం. కార్మికులకు, ప్రైవేటు సంస్థలందు పనిచేసే క్రింది ఉద్యోగస్తులకు తగిన గుర్తింపు లభిస్తుంది. **సింహం** : సోదరీ, సోదరుల మధ్య ఆస్తి విషయాల గూర్చి తగాదాలు రావచ్చు. ప్రముఖుల ద్వారా ఉద్యోగస్తులు కొత్త పనులు చేపడతారు. కుటుంబంలో ఒకరి ధోరణి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనువైన సమయం. కోర్టు వ్యవహారాలు వాయిదా పడుట మంచిది. **కన్య** : నిర్మాణ పనులలో కాంట్రాక్టర్లకు ఓర్పు, నేర్పు ఎంతో ముఖ్యం. ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఇతరులను అతిగా విశ్వసించటం వల్ల నష్టపోయే ప్రమాదం ఉంది జాగ్రత్త వహించండి. బంధుమిత్రులతో కీలకమైన విషయాలు చర్చలు జరుపుతారు. ఖర్చులు ప్రయోజనకరం. **తుల** :కొన్ని ముఖ్యమైన విషయాల్లో పట్టువిడుపు ధోరణితో వ్యవహరించటం మంచిది. వైద్యులకు ఒత్తిడి, ఇంజనీరింగ్‌లకు సంతృప్తి, ప్లీడర్లకు చికాకులు తప్పవు. సిమెంటు, కలప, ఐరన్, ఇటుక వ్యాపారులకు మందకొడిగా ఉంటుంది. పారిశ్రామిక, కార్మిక సంబంధ బాంధవ్యాలు మెరుగవుతాయి. **వృశ్చికం** : ఉత్తర ప్రత్యుత్తరాలు సమర్థవంతంగా నిర్వహిస్తారు.

# దేవ దేవుడు.. శ్రీ వేంకటేశుడు

## సంకీర్తన

**వేంకటాద్రి సమం స్థానం బ్రహ్మాండే నాస్తి కించన**
**వేంకటేశ సమో దేవో న భూతో న భవిష్యతి**

బ్రహ్మాండంలో వేంకటాద్రికి సమానమైన పుణ్యక్షేత్రం లేదు. అలాగే శ్రీనివాసుడికి సాటిరాగల దేవుడు ఇటు భూతకాలంలో కానీ.. అటు భవిష్యత్తులో కానీ మరెవరూ ఉండరు... ఇదీ శ్లోకానికి అర్థం.

తిరుమల పుణ్యక్షేత్రం కలియుగ టళికుంతమని ప్రసిద్ధి. ఈ ప్రశస్తికి మూలకారణం.. స్వయం వ్యక్త స్వరూపంలో వెలిసిన శ్రీవేంకటేశ్వరుడు. తిరుమలగిరిపై పవిత్రాద్భుతమైన ఒక సాలగ్రామశిల ద్వారా స్వయంభూగా వెలసిన శ్రీ వేంకటేశ్వరుణ్ణి శ్రీనివాసుడని, సప్తగిరీశుడని, ఏడుకొండలవాడని, బాలాజీ, తిరుమలప్ప, తిమ్మప్ప అని.. ఇలా ఎన్నో పేర్లతో భక్తజనులు ఆర్తిగా సంబోధిస్తూ ఉన్నారు. ఆనందనిలయుడె%న శ్రీవారు నెలకొన్న బంగారు మందిరానికి ఆనంద నిలయమనే వ్యవహారం అనాదిగా ప్రసిద్ధమై ఉంది.


**స్థలపురాణం**

కలియుగారంభంలో... అనగా సుమారు 5వేల సంవత్సరాల క్రితం.. వక్ష స్థల మహాలక్ష్మి సమేతంగా ఆవిర్భవించిన శ్రీనివాసునికి తరతరాలుగా ఎందరో భక్తులు మందిర, గోపుర, ప్రాకార, మహా ద్వారాలు నిర్మిస్తూ వచ్చారు. వేంకటపతికి నిత్యోత్సవ, వార్షికోత్సవ, పక్షోత్సవ, మాసో త్సవ, సంవత్సరోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. నారాయణ వనం అధిపతులు ఆకాశరాజు, తొండమాన్ చక్రవర్తి, పల్లవరాణి సామవై, విజయనగర సామ్రాజ్యాధీశులు సాళువ నరసింహ రాయలు, శ్రీకృష్ణదేవరాయలు, తిరుమలరాయలు, అచ్యుత రాయలు ఇలా.. ఎందరో మహానుభావులు.. ఇక్కడ అద్భుత నిర్మాణాలను చేపట్టి అపూర్వసేవా కైంక ర్యాల నెలవుగా తిరుమల క్షేత్రాన్ని తీర్చిదిద్దారు.

శ్రీవారిని దర్శించుకునే భక్తులు ముందుగా క్షేత్రపాలకుడైన వరాహస్వామివారిని దర్శించుకోవాలని స్థలపురాణంలో ఉంది. అలాగే స్వామి వారి దర్శనానంతరం... తిరుపతిలో పద్మావతి /బీబీనాంచారి/ అలివేలుమంగ అమ్మవారిని, గోవిందరాజస్వామి వారిని దర్శించుకోవాలి. తిరుమలగిరులలో ఉన్న పవిత్ర ఆకాశ గంగ.. పాపనాశనం.. వకుళమాత ఆలయం,, హాథీరాంజీ మఠం.. త్రిదండి జీయర్‌స్వామివారి మఠం.. వన్యప్రాణుల పార్క్.. వంటి ఆధ్యాత్మిక-పర్యాటక ప్రాశస్త్య మున్న ప్రాంతాల్ని దర్శించుకోవచ్చు. తితిదే బస్సు సర్వీసులతో పాటు ఆయా ప్రదేశాలకు ప్రైవేటు వాహ నాలూ అందుబాటులో ఉంటాయి. తలనీలాలు మొక్కు బడి ఉన్నవారు తప్పనిసరిగా స్వామివారి కల్యాణకట్ట వద్దనే తలనీలాలు సమర్పించాలి

**శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శన వేళలు**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శన వేళలు ఒక్కోరోజు ఒక్కోవిధంగా ఉంటాయి. స్వామివారికి జరిగే నిత్య, వారపు సేవలను బట్టి ఆయా సమయాలను తితిదే నిర్దేశించింది. టిక్కెట్లను ముందస్తుగా అంతర్జాలం, ఈ-దర్శన్, తపాలా శాఖ ద్వారా విక్రయిస్తోంది. ఉదయం నుంచి సాయంత్రంలోపు నిర్దేశించిన సమయంలోపు శ్రీవారిని దర్శించుకునే వేళలను ఎంపిక చేసుకోవచ్చు. ఎంపిక చేసుకున్న సమయం టిక్కెట్టుపై ముద్రితమవుతుంది. ఈ సమయానికి మాత్రమే ఆలయానికి



చేరుకోవడానికి వరుస వద్దకు రావాల్సి ఉంటుంది.

ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లను నిత్యం రూ.300 ధర వంతున 26వేల టిక్కెట్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. 56 రోజులకు ముందుగా టిక్కెట్లను పొందే అవకాశం ఉంది. విశేష పర్వదినాల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని టిక్కెట్ల సంఖ్యను దేవస్థానమే తగ్గిస్తుంది.

# రూ. 24 కోట్ల 87 లక్షల వైఎస్సార్ చేయూత జమ

## పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



పాడేరు : మహిళలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని చిన్న తరహా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో రెండో విడత వైఎస్ఆర్ చేయూత పథకం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా పాల్గొని లాంఛనంగా ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పాడేరు నియోజకవర్గ పరిధిలో 45 నుంచి 60 ఏళ్ల వయసు ఎస్సీ. ఎస్టీ. బీసీ.మహిళలు ఒక్కొక్కరికి రూ. 18750 చొప్పున 13270 మందికి రూ. 24 కోట్ల 87 లక్షల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతా లకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ రోజు జమ చేశారని చెప్పారు. వైఎస్ఆర్ చేయూతను సద్వినియోగం చే సుకొని మహిళలు చిన్న తరహా పరిశ్రమలు నేతలుగా ఎదగాలని సూచించారు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మహిళ పక్షపాతి అని పథకాలన్నీ మహిళల పేరుమీద మంజూరు చేస్తున్నారన్నారు మన్యంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి హెూటల్ రంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రాజెక్టు అధికారి కోరారు. మహిళలకు వెలుగు ద్వారా ఆహార పదార్థాలు తయారీపై తగిన శిక్షణ అందించి ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. వన్ దన్ వికాస కేంద్రం ద్వారా గిరిజన ఉత్పత్తులకు అదనపు విలువలను జోడించి గిరిజన ఉత్పత్తుల విక్రయం చేయాలన్నారు. గిరిజన వ్యవసాయ ఉత్పత్తులకు ఆకర్షణీయమైన బ్రాండ్లతో మార్కెటింగ్ సదుపాయం కల్పించాలన్నారు. మన్యంలో సాగుచేస్తున్న వేరుశెనగను చిక్కీలుగా తయారు చేసి యూనిట్ నెలకొల్పాలి అన్నారు తయారు చిక్కీల ను విద్యా సంస్థలకు సరఫరా చేయడానికి కృషి చేయాలన్నారు. గిరిజన మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలి. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి గోపాలకృష్ణ రోణంకి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని గిరిజన మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలన్నారు ఇల్లులు బాగుంటే ఇల్లు బాగుంటుందని వైయస్సార్ చేయూత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని గేదెలు. ఆవులు. మేకలు. గొర్రెలు. కొనుగోలు చేయాలన్నారు. గిరిజన మహిళలు రాజకి సాధికారిత సాధించారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రెండోవిడత చేయూత పథకాన్ని సొంత ఖర్చులకు వినియోగించు కుండా వ్యాపార అభివృద్ధికి వినియోగించుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా పరిపుష్టి సాధిస్తే అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతారు అన్నారు అనంతరం లబ్ధిదారులకు రూ. 24 కోట్ల 87 లక్షల చెక్కును అతిధుల చేతులమీదుగా అందజేశారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు గాయత్రి దేవి. స్థానిక సర్పంచ్. కొట్ట గుల్లి. ఉషారాణి. ఎంపీడీవో నరసింహారావు. వెలుగు ఏ పి డి వి. మురళి స్థానిక నేతలు ఎస్ వి రమణ తదితరులు పాల్గొన్నారు.



# విశాఖ స్టీల్ పరిరక్షణ కై కార్యాచరణ సిద్ధం



విశాఖపట్నం : విశాఖ స్టీల్ ప్లాంట్, ప్రభుత్వరంగ సంస్థల పరిరక్షణ కమిటీ సమావేశం మంగళవారం కామ్రేడ్ పడాల రమణ అధ్యక్షతన జివియంసి వద్ద గల రిలే నిరాహార దీక్ష శిబిరం ఆవరణలో జరిగింది. కోవిడ్స్ సమయంలో కూడా ప్రాణాలకు తెగించి నిరాహార దీక్షల్లో పాల్గొంటున్న ఉద్యోగులకు, కార్మికులకు, ప్రజా సంఘాల సభ్యులకు సమావేశం అభినందనలు తెలియజేసింది. కోవిడ్ సమయంలో ప్రజలకు ఆక్సిజన్ను అందించి కోవిడ్ రోగులకు ఆసుపత్రులు నిర్మించి ప్రాణాలు కాపాడుతున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఇతర ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వెనక్కి తీసుకోకపోవడాన్ని సమావేశం తీవ్రంగా ఖండిం చింది. పై పెచ్చు ప్రైవేటీకరణ ప్రక్రియ కొనసాగుతుందని ప్రకటించడాన్ని తీవ్రంగా గర్విస్తున్నాము.. ప్రయివేటీకరణ ఆగేవరకు ఎన్ని అవాంతరాలు వచ్చినా అందోళన కొనసాగించాలని సమావేశం నిర్ణయించింది. ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేసింది. సమావేశం క్రింది నిర్ణయాలు చేసింది.

1. కర్ఫ్యూ నిబంధనలు సడలింపు దృష్ట్యా శిబిరం ఉదయం 9గం?ల నుండి 12.00 గం? వరకు నిర్వహించాలి.

2 **జూన్ 26 నిరసన :** సేవ్ అగ్రికల్చర్, సేవ్ డెమోక్రసీ పేరుతో జూన్ 26న దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో రాజభవన్ల వద్ద ఆందోళనకు కిసాన్ సంయుక్త మోర్చా పిలుపు నిచ్చింది. మోడీ ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానలపై దేశవ్యాప్తంగా అన్ని జిల్లా హెడ్ క్వార్టర్లో ఆందోళనకు ఈ నెల 26న జాతీయ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయి. దీనిలో భాగంగా నగరంలో అన్ని పరిశ్రమలు వద్ద జివియంసి గాంధీ విగ్రహం వద్ద నిరసనలు జరపాలని సమావేశం నిర్ణయించింది.

3. స్టీల్ ప్లాంట్ సమ్మెకు మద్దతు : స్టీల్ ప్లాంట్ రక్షణకు ఈ నెల 29న స్టీల్ ఉద్యోగులు కార్మికులు తలపెట్టిన సమ్మె.

30న దేశ్యాప్తంగా జరిగే స్టీల్ంగ సమ్మెకు సమావేశం సంపూర్ణ మద్దతు తెలియజేసింది.ఈ సందర్భంగా ఈనెల 30న నగరవ్యాప్తంగా ఉద్యోగులు, కార్మికులు సంఘీభావ కార్య క్రమాలు నిర్వహించాలని సమా వేశం పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఎం. జగ్గు నాయుడు సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి, పడాల రమణ ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు, బి. నాగభూషణం ఐఎన్ఎ యుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎస్. కనకరావు సిఫ్ఎయుఐ జాతీయ అధ్యక్షులు, దొమ్మేటి అప్పారావు హెచ్ఎం జిల్లా ఉపాధ్యక్షులు, వై. మస్తానప్ప వైఎస్ఆర్ జిల్లా కార్యదర్శి, గణేష్ పాండా ఎఐఎఫ్ఎయు రాష్ట్ర ఉపాధ్యాక్షులు, కె. శంకరరావు ఎఐసిటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, పులి వెంకటరమణ టిఎన్టియున్ జిల్లా నాయకులు, ఎం. వెంకటేశ్వర్లు ఐఎఫటియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు, అరికెఎస్వి కుమార్ సిఐటియు నగర అధ్యక్షులు, జి. నాయనబాబు రైతుసంఘం జిల్లా కార్యదర్శి, యు. నాగరాజు ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, దండు నాగేశ్వరరావు ఏఎన్ఎం జిల్లా నాయకులు, ఎం.చంటి పిఎన్ఎం జిల్లా నాయకులు, కె. లక్ష్మి సిస్టియు నగర నాయకులు, జి. నిర్మల అరుణోదయ మహిళాసంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాధ్యతారాహిత్యమే ప్రజలపై పన్నుల మోత

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం : కరోనా లాంటి కష్టకాలంలో ప్రజలపై పన్నుల భారం మోపడం ప్రభుత్వ పాలకుల భాధ్యతారాహిత్యమేనని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. భీమిలి జోన్ 1,2,3 మరియు 4 వార్డుల టిడిపి నాయకులు, కార్యకర్తలు సమక్షంలో భీమిలి జోనల్ కమిషనర్ కి వినతిపత్రం అందజేశారు. గంటా నూకరాజు నాయకత్వం వహించి వినతిపత్రం సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఒకవైపు కరోనా దెబ్బ మరోవైపు పన్నుల పెంపుతో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. పెంచిన పన్నులను తగ్గించే విధంగా పునరాలోచన చేయకపోతే ప్రతిఘటన తప్పదని గంటా నూకరాజు హెచ్చరించారు. ఆస్తివిలువ ఆధారిత ఇంటిపన్ను విధానంతో పట్టణ ప్రజలను శాశ్వతంగా పన్నుల ఊబిలోకి ప్రభుత్వం దించుతోందని ఆరోపించారు. మున్సిపాలిటీలు పౌర సేవలకు రేటుకట్టి చెత్తతో సహా అన్నిటిపైనా పన్నులు వసూలు చేయడం దారుణమన్నారు. మద్యం, ఇసుకపై వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం ఇప్పుడు చెత్తపై కూడా వ్యాపారం చేస్తుందని విమర్శించారు. ఇలాంటి నిరంకుసత్వ ప్రభుత్వాన్ని నేనెప్పుడూ చూడలేదని గంటా నూకరాజు అన్నారు. 2వ వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాడు చిన్ని కుమారి లక్మి మాట్లాడుతూప్రభుత్వ ఆస్తులు అమ్మి, ఆస్తులను తాకట్టు పెట్టి, ప్రజలపై పన్నుల భారం మోపి, నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి, చమురు ధరలను గాలికొదిలేసి నానావిధాలుగా ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, ప్రజలనెత్తిన భస్మాసుర పాలనను మరిపించే విధంగా రాష్ట్ర ప్రభుత్వ పనితీరుందని వ్యంగ్యంగా అన్నారు.

ముఖ్య అతిధిగా విచ్చేసిన జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి పాశర్ల ప్రసాద్ మాట్లాడుతూ.. ఆస్తివిలువ 15 శాతం మించి పెరగదని మంత్రులు చెబుతున్నారని, ఈమాట ఆర్డినెన్స్ లోగాని, చట్ట సవరణలో గాని లేదని కేవలం జిఓలో మాత్రమే ఉందని అన్నారు. ప్రభుత్వం చెప్పినట్లు 15 శాతం పెరిగినా అది ఒక సంవత్సరానికి పరిమితం కాదని, ఆస్తివిలువ ఆధారంగా ప్రతీ సంవత్సరం15 శాతం పెరుగుతూనే ఉంటుందని అన్నారు. మరొక అతిధి విశాఖ కార్పొరేషన్ తెలుగుదేశం ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదలపై ఆక్రమణ దారులనే పేరుతో ఆస్తివిలువ ఆధారంగా పన్ను లెక్కించి రెట్టింపు పెనాల్టీగా ప్రతీ సంవత్సరం వసూలు చేయడానికి ప్రభుత్వం సిద్ధపడుతుందని అన్నారు.

స్వంత ఇల్లు పట్టా స్థలంలో నిర్మించుకున్నా ప్లాన్ లేకపోతే అధనంగా కట్టుకున్న దానిపై ఆస్తివిలువ ఆధారంగా మరో వంద శాతం పన్ను వసూలు చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని అన్నారు.

ఈ కార్యక్రంలో మాజీ కౌన్సిలర్లు చురకల రమణ, చిలకా నర్సింగరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు, తగరపువలస డివిజన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, 4వ వార్డు ఇంచార్జ్ పాసి నర్సింగరావు, నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పల నాయుడు, కాసరపు ఎల్లాజి, గండిబోయిన పోలిరాజు, కొక్కిరి అప్పన్న, వాసుపల్లి వంశీ, వియ్యపు పోతురాజు, వాడమొదలు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### పరవాడ మండలంలో


# వైయస్అర్ చేయూత లబ్ధిదారులు 3095

## పరవాడ ఎంపిడిఒహేమసుందర్‌రావు



పరవాడ : పరవాడ మండలములో సుమారు 3095మందికి వైయస్ అర్ చేయూత లభించింది అని పరవాడ ఎంపిడిఒ హేమ సుందర్ రావు తెలిపారు. మంగళవారము పరవాడ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపిడిఒ హేమసుందర్ రావు మాట్లాడుతూ ఎస్‌సి 121, యస్‌టి2, బిసి2947, మైనర్టీస్ 25మందికి వైయస్ అర్ చేయూత లభించింది అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పల నాయుడు మాట్లడుతూ కుల, మత, వర్గ, లింగ విచక్షిత లేకుండా రాజకీయాలుకు అతీతింగా లబ్దిదార్లు అందరికీ వైయస్ అర్ చేయూత అందుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పరవాడ పంచాయితీ కార్యదర్శి అచ్యుతరావు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యోగసిద్ధాంజనేయ స్వామికి విశేష పూజలు



విశాఖపట్నం : ఎన్‌హెచ్ 5 సూర్య నగర్ దరి వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామి వారి ఆలయంలో స్వామివారికి ప్రీతి కరమైన మంగళవారాన్ని పురస్కరించుకొని కరోనా వైరస్ అంతరించి పోయి లోకమంతా సుభిక్షంగా ఉండాలని ఆలయ అర్చకులు శ్రీ యోగ సిద్ధాంజనేయ స్వామిని ప్రార్థించి సింధూ రము తమల పాకులు నిమ్మకాయలు మందార పూలతో విశేష పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యము మంగళ హారతి స్వామివారికి సమర్పించారు,

పై సేవలన్నీ ఆలయ అర్చకుని సమక్షంలో జరిగాయి భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు.

### పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు

# పల్స్ అక్సిజన్ మీటర్లు పంపిణీ



**ఎంఇఒ సునీత చేతులు మీదుగా పల్స్ అక్సిజన్ మీటర్లు పంపిణీ**

పరవాడ : మండల విద్యాశాఖవారి కార్యాలయంలో అమెరికన్ ప్రోగ్రస్ తెలుగు అసోసియేషన్ కార్యదర్శీ సుంకరిశ్రీరామ్ సహకారముతో ఎపిటిఏ కార్యకర్త త్రినాధ్ ప్రోత్సాహముతో సమకూర్చిన పల్స్ అక్సిమీటర్లు, దర్మోమీటర్లును పరవాడ విద్యాశాఖాధికారిణి సునీత చేతులు మీదగా మండలములో గల వివిధపాఠశాలల ప్రధానోపాధ్యాయులుకు అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఎఫిటిఎఫ్ మండల అధ్యక్షులు మూర్తి, అమ్మినాయుడు, మోహిని తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక, మద్యం అక్రమాలపై

# పటిష్టమైన నిఘాను ఏర్పాటు చేయండి

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని ఆదేశం
- మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్ఈబీ సీఐ పెద్దిరాజులు



గుడివాడ : ఇసుక, మద్యం అక్రమాలపై పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆదేశించారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని స్పెషల్ ఎన్ ఫోర్స్ మెంట్ బ్యూరో గుడివాడ సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆర్బీ పెద్దిరాజులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పెద్దిరాజులు మాట్లాడుతూ స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో మైలవరం సర్కిల్ ఇన్స్ పెక్టర్ గా పనిచేస్తూ బదిలీపై గుడివాడ సర్కిల్ కు వచ్చానని చెప్పారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్రంలో మద్యం, ఇసుక అక్రమాలకు చెక్ పెడుతూ సీఎం జగన్మోహనరెడ్డి స్పెషల్ ఎన్ఫోర్స్ మెంట్ బ్యూరోను ఏర్పాటు చేశారని చెప్పారు. ఏపీలో మద్యం వినియోగాన్ని విడతల వారీగా తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. జగన్మోహనరెడ్డి సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత 20 శాతం దుకాణాలను తగ్గించడంతో పాటు ధరలను కూడా పెంచడం జరిగిందన్నారు. గ్రామాల్లో 43 వేల బెల్ట్ షాపులను ఎత్తివేశారన్నారు. 4,300 పర్మిట్ రూంలను రద్దు చేసిందన్నారు. ఇంటిలిజెన్స్ , ఏసీబీ తరహాలో మద్యం, ఇసుక అక్రమాలను అరికట్టేందుకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోను ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. గుడివాడ పట్టణ, రూరల్, పామర్రు, గుడ్లవల్లేరు మండలాల పరిధిలో ఉన్న ఎస్ఈబీ సర్కిల్ లో నాటుసారా, అక్రమ మద్యం విక్రయాలు, రవాణాపై పటిష్ఠమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా గుట్కా, గంజాయి విక్రయాలు, రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు.

## బాధ్యత గల పౌరులు గా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

### - వైకాపా నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్



మద్దిలపాలెం : గ్రేటర్ విశాఖ 21 వార్డ్ పరిధిలో చినవాల్తేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షణ లో బాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ పరిసరాల్లో మొక్కలు పెంచాలని కోరారు. బాధ్యత గల పౌరులుగా తమ వంతు సహకారం అందించాలని సూచించారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలు నేపధ్యంలో అందరూ ప్రత్యేక దృష్టి చేపట్టాలని, విశాఖలో ఎన్నడూ లేనివిధంగా 44 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైందని, భవిష్యత్ తరాలు దృష్టిలో పెట్టుకొని అందరూ మొక్కలు నాటలని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి పైడిశ్రీ, మూర్తి,అనురాధ, రేవతి మరియు వైసీపీ 21 వార్డ్ అధ్యక్షులు రవి పాల్గొన్నారు.

### గుడివాడ పట్టణ ప్రజలకు సేవలందించడంలో

## ఇంజనీరింగ్ వ్యవస్థ కీలకం : మంత్రి కొడాలి నాని



గుడివాడ : గుడివాడ పట్టణ ప్రజలకు మెరుగైన సేవలందించడంలో ఇంజనీరింగ్ వ్యవస్థ కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని, ఆ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆదేశించారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నానిని మున్సిపల్ ఇంజనీర్ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ శేఖర్ కలిశారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా సాలూరు మున్సిపాలిటీలో డీఈగా పనిచేస్తూ పదోన్నతిపై ఎంఈగా ఇక్కడకు వచ్చానని చెప్పారు. ఈ సందర్భంగా మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ మున్సిపాలిటీలో తాగునీరు, రోడ్లు, డ్రైన్ల నిర్మాణం వంటి మౌలిక వసతుల కల్పనలో ఇంజనీరింగ్ విభాగం ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. గుడివాడ పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని అధికారులు ముందుచూపుతో వ్యవహరించాలన్నారు. ఏవైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని నాని సూచించారు.

# మారుతున్న అక్కచెల్లెమ్మల భవిత




శ్రీకాకుళం : ఇల్లాలు బాగుంటేనే ఇల్లు బాగుంటుందని, అలా ప్రతీ ఇల్లు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వరుసగా రెండో ఏడాది వై.యస్.ఆర్. చేయూత కార్యక్రమాన్ని మంగళవారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పేద అక్కచెల్లెమ్మలకు నాలుగేళ్లలో రూ.19వేల కోట్ల సాయం అందించే కార్యక్రమంలో భాగంగా వరుసగా రెండవ ఏడాది 23,14,342 మంది అక్కచెల్లెమ్మలకు రూ.4,339.39 కోట్ల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేయడం జరిగిందన్నారు. వై.యస్.ఆర్ చేయూత పథకం ద్వారా 45 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు గల పేద ఎస్.సి,ఎస్.టి.,బి.సి, మైనారిటీ అక్కచెల్లెమ్మలకు ఒక అన్నగా ఒక తమ్ముడిగా బాధ్యత తీసుకొని వరుసగా నాలుగేళ్ల ప్రతీ ఏటా రూ.18,750/-లు చొప్పున మొత్తం రూ.75 వేలు ఆర్థిక సహాయం అందిస్తున్న సంగతిని సిఎం గుర్తుచేసారు. జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 2 లక్షల 15వేల 668 మంది లబ్ధిదారులు నమోదుచేసుకోగా, 1 లక్షా 91 వేల 417 మందికి వై.యస్.ఆర్.చేయూత పథకం అందించడం జరిగిందన్నారు. రెండో విడతలో 1 లక్షా 88వేల 572 మంది నమోదుచేసుకోగా 1 లక్షా 85 వేల 475 మంది లబ్ధిదారులకు ఈ పథకాన్ని అందిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. ఇందులో యస్.సి లబ్ధిదారులు 18,482 మంది, యస్.టి లబ్ధిదారులు 10,227 మంది , బి.సి లబ్ధిదారులు 1,56,272 మంది కాగా మైనారిటీ వర్గాలకు చెందిన వారు 494 మంది వెరశి 1,85,475 మంది లబ్ధిదారులున్నట్లు కలెక్టర్ తెలిపారు. వీరందరికి రూ.347.76 కోట్లు నేరుగా వారి వ్యక్తిగత ఖాతాల్లో జమచేయనున్నట్లు కలెక్టర్ స్పష్టం చేసారు.

నియోజకవర్గాల వారీ వై.యస్.ఆర్.చేయూత పథకం వివరాలు

- ఆమదాలవలస నియోజకవర్గంలో 1686 మంది యస్.సి, 148 మంది యస్.టి, 13,513 మంది బి.సి , 50 మంది మైనారిటీ వెరశి 15,397 మంది లబ్ధిదారులకు రూ.2886.94 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- ఎచ్చెర్ల నియోజకవర్గంలో 2582 మంది యస్.సి, 106 మంది యస్.టి, 17,067 మంది బి.సి , 52 మంది మైనారిటీ వెరశి 19,807 మంది లబ్ధిదారులకు రూ.3,713.81లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- ఇచ్ఛాపురం నియోజకవర్గంలో 708 మంది యస్.సి, 214 మంది యస్.టి, 20,392 మంది బి.సి , 70 మంది మైనారిటీ వెరశి 21,384 మంది లబ్ధిదారులకు రూ.4009.50 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- నరసన్నపేట నియోజకవర్గంలో 1396 మంది యస్.సి, 560 మంది యస్.టి, 16659 మంది బి.సి , 14 మంది మైనారిటీ వెరశి 18629 మంది లబ్ధిదారులకు రూ. 3492.94 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- పాలకొండ నియోజకవర్గంలో 2833 మంది యస్.సి, 4724 మంది యస్.టి, 9438 మంది బి.సి , 18 మంది మైనారిటీ వెరశి 17013 మంది లబ్ధిదారులకు రూ.3189.94 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- పలాస నియోజకవర్గంలో 1120 మంది యస్.సి, 1006 మంది యస్.టి, 16277 మంది బి.సి , 54 మంది మైనారిటీ వెరశి 18457 మంది లబ్ధిదారులకు రూ.3460.69 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- పాతపట్నం నియోజకవర్గంలో 2472 మంది యస్.సి, 2704 మంది యస్.టి, 13,634 మంది బి.సి , 33 మంది మైనారిటీ వెరశి 18843 మంది లబ్ధిదారులకు రూ.3533.06 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- రాజాం నియోజకవర్గంలో 2484 మంది యస్.సి, 230 మంది యస్.టి, 15374 మంది బి.సి , 47 మంది మైనారిటీ వెరశి 18135 మంది లబ్ధిదారులకు రూ.3400.31 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.
- శ్రీకాకుళం నియోజకవర్గంలో 1228 మంది యస్.సి, 38 మంది యస్.టి, 15940 మంది బి.సి , 120 మంది మైనారిటీ వెరశి 17326 మంది లబ్ధిదారులకు రూ.3248.63 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు.



- టెక్కలి నియోజకవర్గంలో 1973 మంది యస్.సి, 497 మంది యస్.టి, 17978 మంది బి.సి , 36 మంది మైనారిటీ వెరశి 20484 మంది లబ్ధిదారులకు రూ.3840.75 లక్షలు పంపిణీచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా శాసన సభాపతి తమ్మినేని సీతారాం, మంత్రి అప్పల రాజు మహిళలకు లాంఛనంగా చెక్కులను అందజేసారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాసనసభాపతి తమ్మినేని సీతారామ్, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి డా. సీదిరి అప్పలరాజు, శాసనసభ్యులు కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, రెడ్డి శాంతి., తూర్పుకాపు, కళింగకోమటి కార్పొరేషన్ల అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, కేంద్ర మాజీ మంత్రి డా.కిల్లి కృపారాణి, డిసిసిబి మాజీ అధ్యక్షులు పాలవలస విక్రాంత్, సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, యస్.సి.కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు కె.రామారావు,బి.సి.కార్పొరేషన్ ఇడి జి.రాజారావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ జి.వి.బి.డి. హరిప్రసాద్, మెప్మా పథక సంచాలకులు యం.కిరణ్ కుమార్, పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు ఏ.ఈశ్వరరావు, ఐసిడిఎస్ పథక సంచాలకులు డా.జి.జయదేవి, డి.ఆర్.డి.ఏ పథక సంచాలకులు బి.శాంతిశ్రీ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోవిడ్ మూడవ దశకు ప్రణాళికలు



శ్రీకాకుళం : జిల్లాలో కోవిడ్ మూడవ దశను ఎదుర్కొనుటకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు తెలిపారు. స్వచ్ఛంధ సంస్థ ఆర్ట్ గివ్ ఇండియా అండ్ ఏక్షన్ ఎయిడ్ సంస్థ సహకారంతో 30 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను జాయింట్ కలెక్టర్ కు మంగళ వారం జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద అందజేసింది. 30 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లలో 10 లీటర్ల సామర్థ్యం గలవి 15, 5 లీటర్ల సామర్థ్యం గలవి 15 ఉన్నాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ జిల్లాలో మూడవ దశ కోవిడ్ వ్యాప్తి చెందితే ఎదుర్కొనుటకు ఇప్పటి నుండే అన్ని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆర్ట్ సంస్థ సమకూర్చిన 30 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను కూడా ఉపయోగించుటకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. వీటిని గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐసోలేషన్ కేంద్రాలు, సామాజిక ఆసుపత్రులు తదితర గ్రామీణ ప్రాంతాల్లో అందుబాటులో పెడతామని ఆయన పేర్కొన్నారు. తద్వారా అవసరం ఉన్నవారికి తక్షణం వైద్య సహాయం అందుతుందని చెప్పారు. జిల్లాలో మూడవ దశ వ్యాపించకుండా ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించాలని శ్రీనివాసుల కోరారు. మొదటి, రెండవ దశ కరోనా ప్రభావాన్ని ప్రత్యంగా చూసామని వాటి అనుభవం దృష్ట్యా ప్రజలు మాస్కులు ధరించడం మరిచిపోరాదని అన్నారు. భౌతిక దూరం పాటించడం, చేతులు తరచూ శుభ్రపరచడం అవసరమని ఆయన సూచించారు. మూడవ దశలో పిల్లలపై ప్రభావం ఉంటుందని పలువురు తెలియజేస్తున్న వార్తలను సైతం చూస్తున్నామని పేర్కొంటూ కోవిడ్ పై అవగాహన కలిగి దాని ప్రభావం లేకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని విజ్ఞప్తి చేసారు. జిల్లాలో కోవిడ్ నివారణకు జిల్లా యంత్రాంగం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టిన సంగతి గుర్తు చేసారు. మూడవ దశను కూడా ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉన్నామని అయినప్పటికి ప్రజలు సహకరిస్తే జిల్లాలో వ్యాప్తి లేకుండా అరికట్టవచ్చని పేర్కొన్నారు.

వాక్సినేషన్ కార్యక్రమాన్ని జిల్లాలో పెద్ద ఎత్తున చేపడుతున్నామని ఆయన తెలియజేసారు. 45 సంవత్సరాలు పైబడినవారికి, 5 సంవత్సరాల లోపు చిన్నారుల తల్లలకు, హెల్త్, ఫ్రంట్ లైన్ వర్కర్లకు ప్రాధాన్యతతో వాక్సినేషన్ చేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వాక్సినేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.

ఆర్ట్ సంస్థ అధ్యక్షులు నూక సన్యాసి రావు మాట్లాడుతూ జిల్లాలో కోవిడ్ నివారణలో భాగంగా తమ సంస్థ సహకరిస్తుందన్నారు. రూ.24 లక్షల విలువగల 30 ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను గివ్ ఇండియా అండ్ ఏక్షన్ ఎయిడ్ సంస్థ సహకారంతో అందిస్తున్నామని చెప్పారు.

ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.జగన్మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

# కరోనా కాలంలో ప్రజలపై భారాలా !

### - ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీలు రద్దు చేయాలి - జనసేన ఆధ్వర్యంలో గాంధీ విగ్రహం వద్ద నిరసన




విశాఖపట్నం : పట్టణ ప్రాంతాల్లో పన్నుల పెంపు నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. పన్నుల భారం తప్పించండి అని డిమాండ్ చేస్తూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం నిరసన తెలిపారు.జనసేన కార్పొరేటర్లు పీతల మూర్తి యాదవ్, దల్లి గోవింద్ రెడ్డి, బీశెట్టి వసంత లక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసనలో జనసేన పార్టీ సీఈసీ సభ్యులు కోన తాతారావు, రాష్ట్ర నాయకులు సుందరపు విజయకుమార్ ,పసుపులేటి ఉషా కిరణ్ ,పంచదార్ల సందీప్ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువ ఆధారిత పన్నుల పెంపు కోసం ఉద్దేశించిన ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 198ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు పలు హామీలు ఇచ్చి స్థానిక ఎన్నికలు అవ్వగానే వైకాపా నిజస్వరూపం బయటపెట్టుకుందని ఆరోపించారు..రాజకీయాలను పక్కన పెట్టి వైకాపా కార్పొరేటర్లు కూడా ఇంటి పన్నుల పెంపు, యూజర్ ఛార్జీలు విధింపు పై పోరాడాలని పిలుపునిచ్చారు. . కరోనాతో జనం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో పన్నులు తగ్గించి ఊరటనివ్వాల్సిందిపోయి ఇలా దొంగ దెబ్బ తీయాలని ప్రభుత్వం ప్రయత్నం చేయడం దారుణం అని వాపోయారు.58 మంది కార్పొరేటర్లను గెలిపించినందుకు వైసీపీ నాయకత్వం విశాఖ పరాజయాలకు పన్నుల భారాన్ని కానుకగా ఇస్తోందని ఎద్దేవా చేశారు. అద్దె బట్టి పన్ను విధానం మాని మార్కెట్ విలువ ప్రకారం పన్ను వెయ్యాలని డిమాండ్ చేశారు. జీవీఎంసీ కౌన్సిల్ అంటే కనీస గౌరవం లేకుండా కార్పొరేటర్లను ఉత్సవ విగ్రహాలుగా మార్చేస్తున్న వైసీపీ ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెంచిన ఆస్తి పన్ను,యూజర్ చార్జీలు వెంటనే రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. లేదంటే జనసేన ఆధ్వర్యంలో మరింత ఉధృతంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# త్వరలో నేరేడు బ్యారేజ్ కు శంకుస్థాపన

శ్రీకాకుళం : నేరేడు బ్యారేజి నిర్మాణానికి అతి త్వరలో ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పల రాజు అన్నారు. వైయస్సార్ చేయూత కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో మంగళవారం శ్రీకాకుళం కలెక్టర్ కార్యాలయం నుండి పాల్గొన్న డాక్టర్ అప్పలరాజు కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు. వంశధార రెండవ దశ పూర్తి చేసే గొప్ప అవకాశం వచ్చిందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రానికి అనుకూలంగా తీర్పు రావడం ఎంతో సంతోషించదగిన విషయం అని ఆయన అన్నారు. ఒడిశా రాష్ట్రానికి ట్రిబ్యునల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. వంశధారపై నేరడి వద్ద బ్యారేజీ నిర్మాణానికి ట్రైబ్యునల్ అనుమతించడమే కాకుండా ఏపీ అవసరాలకోసం బ్యారేజీకి కుడివైపున హెడ్ స్లూయిస్ నిర్మాణానికి అంగీకారం తెలిపిందని ఆయన అన్నారు. 8వేల క్యూసెక్కుల సామర్థ్యంతో కుడి స్లూయిస్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం హర్షించదగిన పరిణామమని ఆయన తెలిపారు. ఒడిశా అవసరాల కోసం ఎడమ వైపున స్లూయిస్ నిర్మాణానికి ట్రైబ్యునల్ అంగీకారం తెలియజేస్తూ ఎంత సామర్థ్యంతో ఎడమ స్లూయిస్ కావాలో గెజిట్ విడుదల చేసిన 6 నెలల లోపు రాష్ట్రానికి ఒడిశా తెలియజేయాలని ఆదేశాలు జారీ చేసిందని మంత్రి వివరించారు. ఎడమ స్లూయిస్ కోసం అయ్యే ఖర్చును ఒడిశా భరించాలని ట్రిబ్యునల్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని ఆయన చెప్పారు. జూన్ నుంచి నవంబర్ వరకూ నీటిని తరలించుటకు రాష్ట్రానికి ట్రైబ్యునల్ అనుమతి ఇవవడం వలన శ్రీకాకుళం జిల్లా సస్యశ్యామలం కానుందని అన్నారు. నేరడి బ్యారేజీ కోసం ఒడిశాలో ముంపునకు గురవుతున్న 106 ఎకరాల భూమిని ఒడిశా సేకరించి ఇవ్వాలని, దాని కోసం అయ్యే ఖర్చును రాష్ట్రం భరించాలని తీర్పు ఇవ్వడం శుభపరిణామమని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి పెద్ద ఎత్తున కృషి చేయగా వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఆ కలను సాకారం చేశారని మంత్రి అన్నారు. ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి తో సంప్రదించుటకు సిద్ధంగా ఉన్నామని గతంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి లేఖ కూడా రాసిన సంగతిని ఆయన గుర్తు చేశారు. నేరేడు బ్యారేజి నిర్మాణానికి అడ్డంకులు తొలగిపోయాయని మంత్రి ఆనందం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి త్వరలో శంఖుస్థాపన చేస్తారని పేర్కొన్నారు.

**మత్స్యకార భరోసాపై విచారణకు ఆదేశం** : మత్స్యకార భరోసా మంజూరులో అవకతవకలు జరిగాయని వస్తున్న ఆరోపలపై విచారణకు ఆదేశించామని మంత్రి అప్పల రాజు తెలిపార. మత్స్యకార భరోసా ఆరోపణలను గూర్చి మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా సోంపేటతోపాటు కొన్ని మండలాల్లో వస్తున్న ఆరోపణలపై విచారణకు ఆదేశించామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో మూడవ విడత మత్స్యకార భరోసాగా 1.19 లక్షల మందికి రూ.10 వేలు చొప్పున విడుదల చేసామని అందులో సాంకేతిక కారణాల వలన దాదాపు 23 వేల మంది ఖాతాల్లో జమ కాలేదని వివరించారు. అవగాహన లేకుండా పలువురు ఆరోపణలు




చేయడం జరుగుతుందని మంత్ర పేర్కొంటూ జగన్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు కాగా ఇప్పటికే మూడు సార్లు రైతు భరోసా అందించిన ఘనత దక్కిందన్నారు. వేట నిషేధ కాలం తరువాత నిర్ధేశిత కాలంలో భరోసా మొత్తాన్ని అందిస్తున్నామని మంత్రి అన్నారు. రైతు భరోసా కార్యక్రమాన్ని ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తుందని ఎవరూ తప్పు పట్టే పరిస్థితి లేదని ఆయన పేర్కొన్నారు.

# మీరు సీఎంగా ఉన్నంతవరకు ధైర్యంగా ఉంటాం



శ్రీకాకుళం : అన్నా.. మీరు ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు మేము ధైర్యంగా ఉంటామని గార మండలం పూసర్లపాడుకు చెందిన రాజేశ్వరమ్మ అన్నారు. వైయస్సార్ చేయూత కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లాలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో శ్రీకాకుళం నుండి చేయూత లబ్దిదారు రాజేశ్వరమ్మ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డితో రాజేశ్వరమ్మ వీడియో కాన్ఫరెన్స్ లో నేరుగా మాట్లాడారు. పేదలకు బహువిధాల సహాయం చేయుటకు మంచి ఆలోచన చేసావన్నా అంటూ ఆమె పేర్కొన్నారు. మొదటి విడత చేయూత కార్యక్రమం కింద 18,750 రూపాయలు తమ ఖాతాలో జమ అయ్యాయని ఆమె పేర్కొన్నారు. ఈ మొత్తంతో 14 మేకలను కొనుగోళు చేసామని, అవి పిల్లలను పెట్టాయని అన్నారు. ఒక్కొక్క పిల్లను విక్రయించగా ఐదు వేల రూపాయల చొప్పున ఆదాయం లభించిందని రాజేశ్వరమ్మ వివరించారు. 45 నుంచి 60 సంవత్సరాల వయస్సు గల మహిళలకు చేయూతను అందించగా, మా మనవలకు అమ్మ ఒడి వచ్చిందని, నాకు వితంతు పింఛను వస్తుందని ఆమె పేర్కొన్నారు. పింఛను ప్రతి నెల మొదటి రోజున తెల్లవారక ముందే అందిస్తున్నారని ఆమె పేర్కొంటూ వాలంటీర్ల వలన సుఖంగా ఉందని వివరించారు. శ్రీలక్ష్మి స్వయం సహాయక సంఘంను నడుపుతున్నామని, మా సంఘానికి 30 వేల రూపాయల రుణం అందగా పలు కార్యకలాపాలను చేపడుతున్నామని చెప్పారు. కోరనా కష్ట సమయంలో ప్రతి ఇంటికి పెద్ద కొడుకుగా నిలిచావని ఉచితంగా రేషన్ అందించడమే కాకుండా వెయ్యి రూపాయలు ఆర్థిక సహాయం కూడా అందించిన ముఖ్యమంత్రివి అన్నా అని ఆప్యాయంగా పిలిచారు. దేశంలోనే కనివిని ఎరుగని రీతిలో వాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆదివారం భారీ స్థాయిలో చేపట్టిన ఘనత కూడా రాష్ట్ర ముఖ్యమంత్రిగా మీదే అని ఆమె చెప్పారు. మమ్మల్ని కాపాడుటకు ముందుకు వచ్చావని ఆమె అన్నారు. మహిళలకు 36 లక్షల ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడమే కాకుండా వాటన్నిటిని నిర్మించుటకు పెద్ద మనసుతో శ్రీకారం చుట్టావని చెప్పారు.

ఇటువంటి మంచి పనులు చేస్తుంటే ఇంకా ఏం కావాలి అన్నా మాకు అంటూ ఆమె పేర్కొన్నారు. మీరు చేస్తున్న కార్యక్రమాలతో కుటుంబం మొత్తం సుఖంగా ఉంటున్నామని అన్నారు. మీతో కలసి మాట్లాడాలని ఉందని రాజేశ్వరి చెప్పారు.

మీరు ఉన్నంత వరకు మేము అందరం ధైర్యంగా ఉంటామని, మీరు పది కాలాలపాటు ముఖ్యమంత్రిగా కొనసాగి పేద,బడుగు,బలహీన వర్గాల సంక్షేమానికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టుటకు భగవంతుడు ఆశిస్సులు అందించాలని ఆమె అన్నారు.

## ఒనుకొండ గ్రామములో
## లుంగపర్తి వైద్యాధికారి డాక్టర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



అనంతగిరి : మారుమూల గ్రామమైన ఒనుకొండ గ్రామమునకు లుంగపర్తి వైద్యాధికారి డాక్టర్ పి. పవన్ కుమార్. ఆధ్వర్యంలో ఒనుకొండ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఇంటింటికి సర్వే చేసి e 37 మందికి కి రక్త పూతలు చేసి, 59.మందికి ఉచిత వైద్యం అందించడం జరిగినది వాతావరణాలు మార్పుల కారణంగా వైరల్ జ్వరాలు వస్తాయని కాచి చల్లార్చిన నీటిని తాగమని చెప్పితిని ఆరోగ్య సూత్రాలు తెలియజేయడమైనది ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్ ఆరోగ్య విస్తరణ అధికారి బి సంజీవరావు రత్నం హెచ్చి గౌరీ రోజా మరియు హెల్త్ అసిస్టెంట్ రామారావు నారాయణ రావు మహిళా పోలీస్ శిరీష మహాలక్ష్మి .ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు,

# రాష్ట్ర స్థాయి ఆయుష్ యోగా పోటీలలో విజేతలకు
## జిల్లా కలెక్టర్ వి.వినయ్‌చంద్ అభినందనలు





విశాఖపట్నం : రాష్ట్ర స్థాయి ఆయుష్ యోగా పోటీలలోవిజేతలకు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్‌ల్ణ అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం-2021 సందర్భంగా 18 సంవత్సరముల లోపు పిల్లలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వర్చువల్ యోగా పోటీలలో ప్రథమ బహుమతి పొందిన ఎలమంచిలి జిల్లా పరిషత్ హైస్కూలులో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి జి.లయవర్ధన్, కన్సోలేషన్ బహుమతి పొందిన చోడవరం రవి కాన్వెంట్ లో ఆరవ తరగతి విద్యార్థిని పి.వెన్నెలశ్రీ లకు మంగళవారం తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, ఆయుష్ శాఖ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ వెంకటరావు, డాక్టర్ హరికృష్ణ, యోగా గురువులు సతీష్, కిరణ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్యూరిఫై వాటర్ ప్లాంట్‌పూర్తి స్థాయిలో అమలు



అనంతగిరి : అనంతగిరి మండలంలోని ఎగువశోభ.పంచాయతీ కి చెందిన కొత్తవలస ప్రభుత్వ ఆశ్రమ ఉన్నతపాఠశాలలో స్మార్ట్ విలేజ్. ఎక్జిక్యూటివ్ గురు.మహేశ్వరరావు వారి ఆధ్వర్యంలో ప్యూరిఫై వాటర్ ప్లాంట్‌పూర్తి స్థాయిలో అమలు చేయడం జరిగింది.మరియు దీనికి ముఖ్య అతిథిగా ఎగువశోభ.సర్పంచ్ కొర్ర సింహాద్రి, దీనిని ప్రారంభించారుస్కూల్ హెచ్ఎం.భాస్కర రావు వర్డ్ మెంబర్స్,స్మార్ట్ విలేజ్ స్టాప్ మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# గుడివాడలో రూ.2కోట్లతో చెత్త తరలింపు స్టేషన్లు

**- రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంపై ప్రత్యేక దృష్టి**
**- ప్రతి ఇంటికీ మూడు డస్ట్ బిన్లను అందజేస్తాం**
**- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**

గుడివాడ : రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచడంపై సీఎం జగన్మోహనరెడ్డి ప్రత్యేక దృష్టి పెట్టారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడ రాజేంద్రనగర్లోని ఇంటి దగ్గర మంత్రి కొడాలి నాని క్లీన్ ఆంధ్రప్రదేశ్, టిడ్కో ఇళ్ళు, ఇళ్ళపట్టాల పంపిణీపై మున్సిపల్ కమిషనర్ పీజే సంపత్ కుమార్ తో సమీక్షించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ప్రతిరోజూ 50 టన్నుల చెత్తను మున్సిపాలిటీ సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలిస్తోందని చెప్పారు. వార్డుల్లో ఎక్కడా చెత్త నిల్వవుండకుండా ఎప్పటికపుడు సేకరించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారన్నారు. దీనిలో భాగంగా ఇంటింటికీ వెళ్ళి తడి, పొడి చెత్తలను సేకరించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 8 వేల ఆటోమేటిక్ ట్రక్కులను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు. గుడివాడ పట్టణానికి 40 ట్రక్కులు రానున్నాయని చెప్పారు. చెత్తను సేకరించే ప్రతి ట్రక్కుకు జీపీఎస్, కెమెరా వంటివి ఏర్పాటు చేస్తారన్నారు. ప్రతి ఇంటికీ మూడు డస్ట్ బిన్లను ఉచితంగా అందజేస్తున్నామని, ఇందు కోసం రూ. 75 లక్షలు ఖర్చు చేస్తున్నామన్నారు. సేకరించిన చెత్తను పట్టణంలోని నాలుగు ప్రాంతాల్లో రూ. 2 కోట్లతో ఏర్పాటు చేసే చెత్త తరలింపు స్టేషన్లకు తరలిస్తామన్నారు. అక్కడ తడి, పొడి చెత్తలను వేరు చేసేందుకు, విక్రయించేందుకు కబాడీ వాలాలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ట్రాన్స్ ఫర్ స్టేషన్లకు తరలించే చెత్తను కబాడీ వాలాలు తమ సిబ్బందితో వేరు చేస్తారని, పొడి చెత్తను ఎరువుగా, తడి చెత్తను కంపోస్ట్ తయారీకి వినియోగిస్తారని, వీటి ద్వారా మున్సిపాలిటీకి కొంత ఆదాయం కూడా సమకూరుతుందన్నారు. ఇప్పటి వరకు తడి, పొడి చెత్తలను వేరు చేసి వినియోగించుకోక పోవడం వల్ల నిత్యం టన్నుల కొద్దీ వ్యర్థాలను డంపింగ్ యార్డ్లో పడవేయాల్సి వస్తోందన్నారు. దీనివల్ల కాలుష్యం వంటి సమస్యలు కూడా ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు.

సీఎం జగన్మోహనరెడ్డి క్లీన్ ఆంధ్రప్రదేశ్ పేరుతో తీసుకుంటున్న చర్యల వల్ల పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పరిశు భ్రత, పారిశుద్ధ్యం మరింతగా మెరుగవుతాయని చెప్పారు. అలాగే గుడివాడ పట్టణంలో 8,912 మంది లబ్ధిదారులకు గుడివాడ రూరల్ మండలం మల్లాయిపాలెం పరిధిలో టిడ్కో గృహాలను నిర్మిస్తున్నామన్నారు.

వీటిలో 500 గృహాలు ఖాళీగా ఉన్నాయని , కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి ఈ గృహాలను కేటాయిస్తామన్నారు. అలాగే పట్టణంలోని అర్హులైన పేదల కోసం 181 ఎకరాల భూమిని కొనుగోలు చేశామని చెప్పారు. ఇక్కడ 7 వేల మందికి ఇళ్ళపట్టాలను అందజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో 28.30 లక్షల ఇళ్ళను ప్రభుత్వం నిర్మిస్తోందని చెప్పారు. మొదటి దశలో 15.60 ఇళ్ళ నిర్మాణాన్ని ప్రారంభించి 2022 జూన్ నాటికి పూర్తి చేయాలన్న లక్ష్యంతో సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నారని చెప్పారు. రెండవ దశలో చేపట్టే 12.70 లక్షల ఇళ్ళను 2023 జూన్ నాటికి పూర్తిచేస్తామన్నారు. రెండు దశల్లో ఇళ్ళ నిర్మాణాలకు రూ.50,944 కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందని మంత్రి కొడాలి నాని చెప్పారు.



**గుడివాడ పట్టణంలో లబ్ధిదారులకు కేటాయించిన టిడ్కో ఇళ్ళు, ఇళ్ళపట్టాల పంపిణీ, క్లీన్ ఆంధ్రప్రదేశ్ పై మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ తో సమీక్షిస్తున్న రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**

# కోవిడ్ సేవలకు హోంగార్డుకు 'ప్రశంసా పత్రం'

- విజయనగరం జిల్లా ఎస్పీ బి.రాజకుమారి, ఐపిఎస్



విజయనగరం : కోవిడ్ 19 విపత్కర పరిస్థితుల్లో స్వచ్ఛంద సంస్థల సహకారంతో విజయ నగరం పట్టణంలో పేదలకు, నిరాశ్రయులకు ఆహారం సమ కూర్చి, సేవలందించిన విజయ నగరం యూనిట్ హోంగార్డు బి.శివప్రసాద్‌కు జిల్లా ఎస్పీ బి.రాజకుమారిజిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా అభినందించి, ప్రశంసా పత్రం మరియు

ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.రాజకుమారి మాట్లాడుతూ - విజయనగరం

పోలీసు శాఖలో పనిచేస్తున్న హోంగార్డు బి. శివ ప్రసాద్ తన విధులు నిర్వహిస్తూనే, కోవిడ్ 2వ దశ కష్టకాలంలో ఆహారంలేని నిరుపేదలకు, నిరాశ్రయులకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆహారం సమకూర్చడం మరియు ధైర్యంతో ముందుకువచ్చికోవిడ్ సోకినవారికి సేవలు చేయడంలో చురుకుగా పాల్గన్నారని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో....

హోంగార్డ్స్ఆర్.ఐ పి.ఈశ్వరరావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గన్నారు.

# తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారులకు రక్షణగా ప్రభుత్వం



శ్రీకాకుళం : కోవిడ్ సోకి తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారు లకు ప్రభుత్వం రక్షణగా ఉంటుందని రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం అన్నారు. కోవిడ్ సోకి తల్లిదండ్రులను కోల్పోయిన 7 గురు చిన్నారులకు మంగళ వారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూ.10 లక్షల విలువగల బాండ్లను శాసన సభాపతి సీతారం, రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి డా.సీదిరి అప్పల రాజు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సమక్షంలో పంపిణీ చేసారు. బాలల విద్యాభ్యాసం, సంరక్షణకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం రూ.10 లక్షల బాండ్లను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే రూ.10 లక్షల బాండ్ల ద్వారా వచ్చే ఆదాయం చిన్నారులు ఉపయోగించుకోవచ్చున్నారు. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి ఎంతో మంచి ఆలోచనతో అందించారని, దీనిని సక్రమంగా వినియోగించుకుని భవిష్యత్తును తీర్చిదిద్దు కోవాలని ఆయన కోరారు. బాండ్లను పొందిన వారిలో రాజాం మండలం అంతకాపల్లి గ్రామానికి చెందిన వాకముల్ల కామేశ్వరరావు, వాకముల్ల పార్థసారథి, ఎచ్చెర్ల మండలం కె.మత్స్యలేశం గ్రామానికి చెందిన చింతపల్లి గీత, చింతపల్లి మూర్తి, ఎల్.ఎన్.పేట మండలం బొట్టాడసింగి గ్రామానికి చెందిన వాడాడ కిషోర్ కుమార్, మందస మండలం బేతాళ పురం గ్రామానికి చెందిన బత్తిన గణేష్, జలుమూరు మండలం కేఎల్ఎన్ పేట గ్రామానికి చెందిన కూన తిరుమల తేజలకు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు కంబాల జోగులు, విశ్వసరాయి కళావతి, రెడ్డి శాంతి., తూర్పుకాపు, కళింగకోమటి కార్పొరేషన్ల అధ్యక్షులు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, కేంద్ర మాజీ మంత్రి డా.కిల్లి కృపారాణి, డిసిసిబి మాజీ అధ్యక్షులు పాలవలస విక్రాంత్, సంయుక్త కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు, లీడ్ బ్యాంక్ మేనేజర్ జి.వి.బి.డి. హరిప్రసాద్, ఐసిడిఎస్ పథక సంచాలకులు డా.జి.జయదేవి తదితరులు పాల్గొన్నారు.

# పూసపాటి వంశీయులు మీద వైకాపా ప్రభుత్వానికి కక్ష సాధింపులు లేవు



- చంద్రబాబు రాజకీయాల కోసం క్షత్రియ జాతిని నిర్వీర్యం చేస్తున్నారు
- బాబు ట్రాప్ లో అప్పుడు ఆర్.ఆర్ ఆర్, ఇప్పుడు అశోక్ గజపతిరాజు
- సీఎం జగన్ సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే టీడీపీ నీచ రాజకీయాలు చేస్తుంది
- గత ప్రభుత్వ హయాంలో మాన్సాస్ ట్రస్ట్ ద్వారా కోట్లాది రూపాయలు అవకతవకలు జరిగాయి
- గత ప్రభుత్వంలో భోగాపురం ఎయిర్‌పోర్టు భూసేకరణలో క్షత్రియ కులాల వారికి కోట్లాది రూపాయలు నష్టం జరిగింది.
- వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చిన ప్రతి ప్రకటనలో టీడీపీ మార్కు ఉంది

విశాఖపట్నం : పూసపాటి వంశీయులు మీద వైకాపా ప్రభుత్వానికి కక్ష సాధింపులు లేవని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు,పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్యమంత్రిగా జగన్ మోహన్ రెడ్డి ప్రజా సంక్షేమమే పరమావధిగా భావిస్తూ ప్రజా సంకల్ప యాత్రలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటూ నేను విన్నాను నేను ఉన్నాను అనే నినాదంతో రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కులాలకు మతాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు ప్రజలకు అందజేస్తున్న రని, జగన్ అన్న ప్రజా సంక్షేమం చూసి ఓర్వలేని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కుటిల రాజకీయాలతో కులాల మధ్య చిచ్చు పెడుతూ రాష్ట్ర పురోభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నారని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కే కే రాజు పేర్కొన్నారు. మంగళవారం విశాఖపట్నం వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, శాసన మండలి సభ్యులు పి సురేష్ బాబు, డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రఘురామ రాజు , మాజీ సి.ఇ.సి సభ్యులు శ్రీనివాస రాజు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు మాట్లాడుతూ రాజకీయాలలో 40 సంవత్సరాల అనుభవం అని గొప్పలు చాటుకుంటున్న ప్రతిపక్ష నేత చంద్రబాబు నీచాతి నీచంగా రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టిస్తున్నారని తెలియజేశారు. రాష్ట్రంలోని బలమైన సామాజిక వర్గంగా పేరుపొంది, ఏళ్ల చరిత్ర కలిగిన క్షత్రియ సామాజిక వర్గాన్ని నిర్వీర్యం చేసేందుకు చంద్రబాబు తన అనుయాయులతో కలిసి క్షత్రియ జాతిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ గత కొద్ది రోజుల క్రితం నరసాపురం పార్లమెంట్ సభ్యులు రఘురామకృష్ణం రాజును ప్రేరేపించి ప్రభుత్వంపై ప్రభుత్వ పెద్దలపై దుష్ప్రచారం చేయించారు. రఘురామకృష్ణం రాజు స్వరూపం తెలుసుకున్న ప్రజలు ఛీ కొట్టారు. ఇప్పుడు చేసేది ఏమి లేక పూసపాటి వంశీయులు అయినా మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు ను తెర పైకి తీసుకు వచ్చి క్షత్రియ కులం పై దాడులు చేస్తున్నారు. పూసపాటి వంశీయులు ట్రస్టీలుగా ఉన్న ఉత్తరాంధ్ర దైవం వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం భూములు, మాన్సాస్ ట్రస్ట్ భూములు ఈ వ్యవహారంలో గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలు, నిజానిజాలు బయటపెట్టేందుకు రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి సారథ్యంలో ప్రత్యేక కమిటీ వేసి దర్యాప్తు చేస్తున్న తరుణంలో క్షత్రియుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం సమంజసం కాదన్నారు. పూసపాటి వంశీయులు పీవీజీ రాజు విద్య,వైద్య, కళారంగాల ను విశ్వ వ్యాప్తం చేసేందుకు మాన్సాస్ ట్రస్ట్ ను స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారని గుర్తు చేశారు. అనంతరం ట్రస్ట్ పట్టపగ్గాలు చేపట్టిన అశోక్ గజపతిరాజు తో 1995లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన నాటి నుండి సింహాచలం భూములు, మాన్సాస్ ట్రస్ట్ భూములపై కన్నేసిన చంద్రబాబునాయుడు చేతులు కలిపి కోట్లాది రూపాయల భూములను అన్యాక్రాంతం చేశారని పేర్కొన్నారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రస్తుతం ఉన్న సింహాచలం మాన్సాస్ ట్రస్ట్ భూముల ఈ వ్యవహారంలో జరుగుతున్న కుంభకోణాల్లో బయటపెట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న తరుణంలో సీఎం జగన్మోహన్ రెడ్డి పై, ఎంపీ విజయసాయి రెడ్డి పై క్షత్రియ కులాల పేరుతో అప్పుడు ప్రకటనలు ఇవ్వడం సమంజసం కాదన్నారు. క్షత్రియ జాతి పై దాడులు చేసేందుకు టిడిపి తమ మీడియా వర్గాలతో కలసి కుట్ర రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. తెలుగు రాష్ట్రాల క్షత్రియ సంఘం పేరుతో ప్రకటించిన పత్రికా ప్రకటన పూర్తిగా బూటకమని అడ్రస్ లేని ప్రకటన అని ఎమ్మెల్సీ సురేష్ పేర్కొన్నారు. ఈ ప్రకటనతో ఆంధ్రప్రదేశ్ లో ఏ క్షత్రియుడికి సంబంధంలేదని అన్నారు. ట్రస్టు పేరుతో అశోక్ గజపతిరాజు చేసిన నేరాలను పొలం చాటున తప్పించుకు ఉందామని ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.





మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు విమానయాన శాఖ మంత్రిగా ఉన్నప్పుడు బాగాపురం ఎయిర్ పోర్టు భూసేకరణ భూములకు సంబంధించి ఆ ప్రాంతంలో ఉన్న క్షత్రియులు అంతా కలిసి మంత్రి ని కలిసేందుకు వెళ్ళినప్పుడు కనీసం స్పందించలేదని కాకర్లపూడి శ్రీనివాసరాజు పేర్కొన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో బోగాపురం భూసేకరణలో భూములు కోల్పోయిన వారికి అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. రాజకీయాలకు కులం ముసుగు పోయడం దారుణమని, గత 15 సంవత్సరాలుగా మాన్సాస్ ట్రస్ట్ లో ఎన్నో అవకతవకలు జరిగాయని డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ పేర్కొన్నారు.

క్షత్రియ కుల సంఘాల పేరుతో వచ్చిన పత్రికా ప్రకటనను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు.

ఈ సమావేశంలో సి.ఇ.సి సభ్యులు శ్రీకాంత్ రాజు , కార్పొరేటర్లు కఠారి అనిల్ కుమార్ రాజు , భూపతిరాజు సుజాత , జానకి రామ రాజు, పార్టీ రాష్ట్ర అదనపు కార్యదర్శి నడింపల్లి కృష్ణం రాజు , పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్ రాజు, కే విశ్వనాథ రాజు, రాజానా రాజు, ఏ వి ఎన్ రాజు, రాధాకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

### విశాఖ శ్రీ శారదాపీఠం ప్రాంగణంలోకి

## భక్తుల దర్శనాలకు అనుమతి

పెందుర్తి : విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారి ఆదేశానుసారం పీఠ ప్రాంగణంలోని భక్తుల దైవ దర్శనాలకు అనుమతించడం జరుగుతున్నది. కరోన మహమ్మారి దృష్ట గత కొన్ని కాలంగా పీఠంలోనికి భక్తులను అనుమతించటం జరగలేదు. నేటి నుంచి అనగా తేది 22,06.2021 నుండి పీఠంలో భక్తులకి దైవ దర్శనాలకు అనుమతి నివడం జరిగింది. ప్రతీరోజు జరిగే దూప, దీప, నైవేద్యలతో పాటుగా అక్షరాభ్యాసములు మరియు ప్రత్యేక పూజలు కూడా నిర్విరామంగా కొనసాగుతాయని తెలియజేయడం జరుగు తున్నది. కోవిడ్ నియమ నిబంధనలు పాటిస్తూ భక్తులకు అనుమతి ఇవ్వడం జరుగుతంది.

కరోన వ్యాప్తి తగటం వలన ఈ నిర్ణయం తీసుకున్నట్లు శ్రీకార్యం తెలియజేయడం జరిగింది.




### కోవిడ్ వారియర్ గా గుర్తింపు పొందిన

## సూర శ్రీనివాస్ కు ఘన సన్మానం



శ్రీకాకుళం : కోవేడ్ సమయంలో అనేక సేవా కార్యక్రమం చేస్తున్న కుశాల్ పురం గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సూర శ్రీనివాసు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఉదయం కోవిడ్ సమయంలో ఇరవై ఒక్క వెయ్యి మందికి నిత్యము జేమ్స్ రిమ్స్ హాస్పిటల్ నందు సుమారు రోజుకు 500 మంది చొప్పున 40 రోజులుగా సేవ చేస్తున్నందుకు మరియు 5,000 మందికి నెలలకు సరిపడే నిత్యవసర వస్తువులను ఇచ్చినందుకు గాను తన దాతృత్వాన్ని చాటింగ్ ఎందుకు తను చేసిన సేవలకు గుర్తుగా సత్కారం చేశారు శాసనసభాపతి తమ్మినేని సీతారాం పశుసంవర్ధక శాఖ మంత్రి వర్యులు డాక్టర్ సిదీరీ అప్పలరాజు పాతపట్నం శాసనసభ్యురాలు రెడ్డి శాంతి పాలకొండ శాసనసభ్యురాలు విశ్వాస్ రాయి కళావతి కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అం దా వరక పూ సూరిబాబు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ ఘనంగా సత్కరించారు.

### వంశధార ట్రిబ్యునల్ తీర్పు

## జగనన్న ప్రభుత్వ చారిత్రాత్మక విజయం

**- శ్రీకాకుళం జిల్లాలో 2.5 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించేందుకు మార్గం సుగమం**





శ్రీకాకుళం : ఏపీ ముఖ్యమంత్రి జగనన్న చొరవతో, దశాబ్దాలుగా వివాదంలో ఉన్న నేరడి బ్యారేజ్ నిర్మాణానికి, సోమవారం వంశధార వాటర్ డిస్ప్యూట్స్ ట్రిబ్యునల్ (VWDT) తీర్పుతో మార్గం సుగమం అయ్యిందని ఆమదాలవలస నియోజకవర్గం వైస్సార్సీపీ నాయకుడు చింతాడ రవికుమార్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ తీర్పు ప్రకారం నేరడి బ్యారేజి నిర్మాణానికి అవసరమైన, ఆంధ్ర - ఒరిస్సా ల మధ్య వివాదాస్పదమైన 106 ఎకరాల భూమిని ఒరిస్సా ప్రభుత్వం భూ సేకరణ జరిపి, ఆంధ్ర ప్రదేశ్ కు అప్పజెప్పాలి. శ్రీకాకుళం జిల్లాకే వరప్రదాయిని అయిన నేరడి బ్యారేజి నిర్మాణం జరిగితే, జిల్లాలో వంశధార ప్రాజెక్ట్ క్రింద ఉన్న 2.5 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగునీరు అందించగలుగుతాము. వంశధార మొదటి దశ ప్రాజెక్టును అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ జలగం వెంగళరావు గారి ఆశీస్సులతో అప్పటి పార్లమెంట్ సభ్యులు స్వర్గీయ బొడ్డేపల్లి రాజగోపాలరావు కృషితో 1.45 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. కాగా వంశధార రెండవ దశ ప్రాజెక్ట్ 2004 లో అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో, అప్పటి రెవిన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కృషితో 1 లక్ష ఎకరాలకు సాగు నీరు అందించే ప్రాజెక్ట్ నిర్మాణం జరిగింది. ఇప్పుడు ఈ ట్రిబ్యునల్ తీర్పుతో నేరడి బ్యారేజి నిర్మాణం జరిగితే, ఈ రెండు దశల్లో పూర్తయిన వంశధార ప్రాజెక్ట్ క్రింద గల 2.5 లక్షల ఎకరాలకు రెండు పంటలకు సాగు నీరు అందించడం తో పాటు వంశధార - నాగావళి నదుల అనుసంధానంతో సుమారు 45 వేల ఎకరాలకు, వంశధార - బహుదా నదుల అనుసంధానంతో సుమారు 1 లక్ష ఎకరాలకు సాగు నీరు అందించగలుగుతాము. జిల్లా ప్రజా ప్రతినిధులు, ముఖ్యనాయకులు, స్పీకర్ తమ్మినేని సీతారాం, ధర్మాన ప్రసాదరావు, ధర్మాన కృష్ణదాస్, సీదిరి అప్పలరాజు, కిల్లి కృపారాణి, దువ్వాడ శ్రీనివాస్ , రెడ్డి శాంతి, పిరియా సాయిరాజు ల సహకారంతో, మనందరి కృషితో, మన జగనన్న ఆశీస్సులతో తొందరలో నేరడి బ్యారేజి పూర్తి చేసి మన జిల్లాను ప్రగతి బాటలో నిలుపుదామని విశ్వసిస్తున్నానని చింతాడ రవికుమార్ తెలియజేశారు.

### వై.యస్ రాజశేఖర రెడ్డి, వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కె.కె రాజు



కంచరపాలెం : వరుసగా రెండవ ఏడాది వై.యస్.ఆర్ చేయూత పథకం ద్వారా రూ.18750 ఆర్థిక సహాయం అందజేసిన శుభసందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వార్డు ASR నగర్లో వై.యస్.ఆర్ చేయూత పథకం లబ్ధిదారులు వై.యస్ రాజశేఖర రెడ్డి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు పాల్గొని పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ SC, ST, BC, మైనారిటీ వర్గాలకు చెందిన 45-60 వయస్సు అక్క చెల్లమ్మలకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండవ ఏడాది వై.యస్.ఆర్ చేయూత పథకం ద్వారా రూ.18750 ఆర్థిక సహాయం అందజేస్తుందని అన్నారు. అక్కచెల్లెమ్మల ఆర్థిక స్వావలంబన సాధికారత లక్ష్యాలుగా వారి జీవితాల్లో వెలుగులు నింపడానికి జగనన్న ప్రభుత్వం అందిస్తున్న కానుక వైయస్ఆర్ చేయూత పథకం అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రతి మహిళల్లో ఆనందాన్ని నిప్పారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరావు,డిప్యూటీ మేయర్ కటుమురి సతీష్,కార్పొరేటర్లు ఆళ్ళ లీలవతి,పి.ఉషశ్రీ,కె.కామేశ్వరి,నీలి రవి,ఐ. రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ జోన్ 4 జోనల్ కమిషనర్ గా భాద్యతలు చేపట్టిన బి.వెంకట రమణ విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమారిని ఆశీల్‌మెట్ట ఎమ్మెల్యే కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇవ్వటం జరిగింది.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com